తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | పేజీలు : 21



### పువ్వులనే దైవాలుగా పూజించే పండుగ

- మన బతుకమ్మ పండుగ..
- మరికొద్ది రోజుల్లో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం
- తెలంగాణ ఉద్యమ కాలంలో పాటకు ఎంత ప్రాధాన్యం ఉండేదో.. బతుకమ్మకు కూడా అంతే ప్రాధాన్యం ఉండేది
- వచ్చే ఈ పండుగ వేళ వర్షాలతో జలాశయాలు కళకళలాడుతుంటాయి
- రకరకాల, రంగురంగుల పువ్వులు వికసించి కనువిందు చేస్తుంటాం

## కాంగ్రెస్, గులాబీ మధ్య..
# బీజేపీ




నీరు పల్లమెరుగు.. నిజము దేవుడెరుగు'.. అనేది సామెత. కానీ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు నేతల తీరు చర్చనీయాంశం అయింది. ప్రభుత్వాలతో వారు వారు పొట్లాడకుండా మధ్యలోకి మరో పార్టీని లాగుతుండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇరు రాష్ట్రాల్లోనూ ఇదే తరహా రాజకీయం నడుస్తుండడం వెనుక కారణాలు ఏమై ఉండొచ్చు అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. వారు ఆరోపిస్తున్న వాటిలో నిజమెంతో తెలియదు కానీ.. మధ్యలోకి కేంద్రాన్ని లాగుతుండడం గమనార్హం.

2



# హైడ్రా దూకుడు!

- ప్లస్ అవుతుందా... మైనస్ అవుతుందా
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హైడ్రాకు మరింత బలాన్ని చేకూర్చింది.
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది
- ప్రభుత్వానికి వెయ్యి ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేశారు
- పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ ఒకే తీరులో చూస్తే అక్రమ కట్టడాలు కనిపిస్తే వాటిని కూల్చుతూ ముందుకు సాగుతోంది.
- ఇక నుంచి హైడ్రా ఆపరేషన్స్ కోసం 150 మంది అధికారులతోపాటు 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కేటాయింపు

హైదరాబాద్

హైదరాబాద్ మహానగరం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులను, కుంటలను, నాలాలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. దీనికి సీనియర్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైడ్రా వ్యవస్థ ఏర్పాటు నుంచే దూకుడుగా వెళ్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. ఇప్పటివరకు అలా.. వందలాది నిర్మాణాలను కూల్చివేయగా.. ప్రభుత్వానికి వెయ్యి ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేశారు. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ ఒకే తీరులో చూస్తే అక్రమ కట్టడాలు కనిపిస్తే వాటిని కూల్చుతూ ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు ఎలాంటి సిబ్బంది, - మిగతా 2లో

# కాంగ్రెస్, గులాబీ మధ్య.. బీజేపీ

హైదరాబాద్

నీరు పల్లమెరుగు.. నిజము దేవుడెరుగు'.. అనేది సామెత. కానీ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు నేతల తీరు చర్చనీయాంశం అయింది. ప్రభుత్వాలతో వారు వారు పొట్లాడకుండా మధ్యలోకి మరో పార్టీని లాగుతుండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇరు రాష్ట్రాల్లోనూ ఇదే తరహా రాజకీయం నడుస్తుండడం వెనుక కారణాలు ఏమై ఉండొచ్చు అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. వారు ఆరోపిస్తున్న వాటిలో నిజమెంతో తెలియదు కానీ.. మధ్యలోకి కేంద్రాన్ని లాగుతుండడం గమనార్హం.ఏపీలో ఏ చిన్నపాటి ఇష్యూ జరిగినా మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మధ్యలోకి బీజేపీని లాగుతున్నాడు. చంద్రబాబుపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నిస్తున్నాడు. ఆయనను ఎందుకు ప్రశ్నించడం లేదని అంటున్నాడు. ప్రతీ అంశంలోనూ ఆయన దీనినే ఫాలో అవుతున్నాడు. ఒకవిధంగా ఆయన బీజేపీని రాజకీయంగా బ్లాక్ మెయిల్ చేస్తూ వస్తున్నాడు. అయితే.. నిన్నటికి నిన్న కేటీఆర్ చేసిన రాజకీయం కూడా అలానే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ కొనసాగుతోంది. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు నిర్ణయించారు. ఇంటింటికీ నీరు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అయితే.. తెలంగాణ రాష్ట్రం ఇందుకోసం టెండర్లు ఆహ్వానించింది. ఆ టెండర్లు సూదిని సృజన్ రెడ్డి అనే వ్యక్తి దక్కించుకున్నాడని కేటీఆర్ ఆరోపించాడు. అయితే.. ఆ సృజన్ రెడ్డి స్వయానా సీఎం రేవంత్ రెడ్డి బావమరిది అని ఆరోపించాడు. రేవంత్ నేతృత్వంలో వేల కోట్ల అవినీతికి తెరతీశాడని సంచలన ఆరోపణలు చేశాడు.అంతేకాదు.. మరో అడుగు ముందుకేసి టెండర్లను వెంటనే రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపేయాలని కోరాడు. ఆయనను సీఎం పదవి నుంచి దింపడానికి ఈ ఒక్క అవినీతి చాలంటూ చెప్పుకొచ్చాడు. దీనిపై వెంటనే బీజేపీ నేతలు కూడా స్పందించాలని, కేంద్రం ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశాడు. అయితే.. కేటీఆర్ వ్యాఖ్యలను విన్న బీజేపీ నేతలు ఏం మాట్లాడాలో తెలియక సతమతంలో పడ్డారు.వాస్తవానికి.. సృజన్ రెడ్డి అనే వ్యక్తి రేవంత్ సతీమణి తమ్ముడు అయితే ఆయన హయాంలో జరిగిన అవినీతిని కేటీఆర్ బయటపెట్టాలి. ఆధారాలతో సహా నిరూపించాలి. అలా కాకుండా ఎంతసేపూ ముఖ్యమంత్రి బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చారని ఆరోపిస్తూ వచ్చాడు. ఆయనకు కాంట్రాక్ట్ ఇచ్చారు కాబట్టి అందులో అవినీతి జరిగిందంటూ ఆరోపించాడు. దీంతో కేటీఆర్ రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆధారాలతో సహా బయటపెడితే కేంద్రం ఆటోమేటిక్‌గా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటుంది కదా..! దానికి బీజేపీ నేతల వరకూ ఎందుకు..? అని ప్రశ్నలు వస్తున్నాయి. పదేళ్ల మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు ఆ మాత్రం తెలియదా అని అంటున్నారు.కేటీఆర్ ఆరోపిస్తున్నట్లు రేవంత్ బంధువుకు కాంట్రాక్టు దక్కిందే అని అనుకుంటే.. మరి పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారి వారి బంధువులకు ఎంత మందికి కాంట్రాక్టులు ఇవ్వలేదు..! కేసీఆర్, కేటీఆర్ బంధువులకు లెక్కలేనన్ని కాంట్రాక్టులు దక్కాయనేది చాలా వరకు ఉన్న ఆరోపణలు. అంటే.. 'మందిది మంగళవారం మనది సోమవారం' అన్నట్లుగా కేటీఆర్ వ్యవహారం నడుస్తోందన్న అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే.. తమ హయాంలోనే రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ అమలు చేసి ఇంటింటికీ నల్లాలు పెట్టామని బీఆర్ఎస్ గంభీరంగా ప్రకటిస్తూ వచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వేళ కూడా కేసీఆర్ అదే ప్రచారం చేశారు. మరి ఇప్పుడు కేటీఆర్ ఆరోపణలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ నల్లాలు పెట్టామని బీఆర్ఎస్ భావించినప్పుడు.. మళ్లీ పనులు మిగిలిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు నిర్వహిస్తోందంటే దేనికి అర్థం..!

# హైడ్రా దూకుడు!

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి అధికారాలు లేనప్పటికీ హైడ్రా ఓ స్థాయిలో దూసుకుపోయింది. తాజాగా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హైడ్రాకు మరింత బలాన్ని చేకూర్చింది. నిన్నటి కేబినెట్‌లో హైడ్రాకు అడిషనల్ పవర్స్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దాంతో ఇప్పటికే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్న హైడ్రా.. కేబినెట్ నిర్ణయంతో తన దూకుడును మరింత పెంచనుంది. ఇప్పుడు దానికి విస్తృత అధికారాలతో పాటు చట్టబద్ధతను కూడా ఇచ్చారు. చెరువులతోపాటు గ్రేటర్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించే వరకూ హైడ్రాకు విశేష అధికారాలు అలానే ఉంటాయని కేబినెట్ స్పష్టం చేసింది. అయితే.. కేబినెట్‌లో మరో నిర్ణయం తీసుకున్నారు. హైడ్రా పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు లోపల 27 అర్బన్, లోకల్ బాడీలకు విస్తరించింది. 51 గ్రామపంచాయతీలను కూడా కోర్ అర్బన్‌లో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. ఇప్పటివరకు కేవలం ఒక్క కమిషనర్ రంగనాథ్ మాత్రమే అన్నీతానై ఇదంతా నడిపించారు. కానీ.. తాజాగా ప్రభుత్వం అదనంగా సిబ్బందిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి హైడ్రా ఆపరేషన్స్ కోసం 150 మంది అధికారులతోపాటు 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కేటాయించారు.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. హైడ్రా ఏర్పాటు నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ పలు విమర్శలు, పలు ప్రశంసలు ఎదుర్కొంటోంది. హైడ్రా ఆపరేషన్స్ బాగుందని చాలా వరకు వినిపిస్తుండగా.. మరికొంత మంది నుంచి మాత్రం పేదల కడుపు కొట్టడానికే హైడ్రా తెచ్చారనే విమర్శలు వచ్చాయి. అయితే.. చాలా జిల్లాల నుంచి కూడా హైడ్రాను తమ జిల్లాల్లోనూ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపించింది. అటు పొరుగు రాష్ట్రమైన ఏపీ నేతల నుంచి కూడా హైడ్రా పై ప్రశంసలు వచ్చాయి. అందులోభాగంగానే తాజాగా.. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే.. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి సర్కారుకు ప్లస్ కానుందా..? మైనస్ కానుందా..? అనే చర్చ సైతం జోరుగా నడుస్తోంది. పొలిటికల్ లీడర్లు హైడ్రాను ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ సైతం హైడ్రాపై అసంతృప్తితోనే ఉన్నాయి. పర్మిషన్లు తీసుకున్న వారి ఇళ్లను ఎలా కూల్చివేస్తారంటే నిలదీస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో ముందు ముందు హైడ్రా పనితీరు ఇంకా ఎలా ఉండబోతోంది..? వచ్చిన అధికారాలను ఎలా వినియోగించుకోబోతోందో అని ఆసక్తి నెలకొంది.



### ఎవరేమనుకున్నా...

హైదరాబాద్ డిజాస్టర్ అండ్ రెస్పాన్స్ అస్సెట్స్ ఏర్పాటుతో చెరువులు, నాలాలు, కుంటలు ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను ఇప్పటికే అనేకమైన వాటిని కూల్చివేసింది. అయితే ఇంకా వందకు పైగా ఫిర్యాదులు హైడ్రా వద్ద ఉన్నాయి. ముఖ్యమైన భవనాలను నిర్మించి అక్కడ వ్యాపారాలు, విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల ఆసుపత్రులు కూడా నిర్వహిస్తుండటంతో వాటిని కూడా కూల్చాలని రేవంత్ రెడ్డి హైడ్రా అధికారులను ఆదేశించారు.

169 మంది అదనపు సిబ్బందిని హైడ్రాకు కేటాయించడం వెనక కూడా రానున్న కాలంలో హైదరాబాద్ నగరంలో కూల్చివేతలు మరింతగా ఉంటాయాన్న సంకేతాలు పంపినట్లయింది. అసెంబ్లీ సమావేశాల్లో కూడా హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్ ను తెచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే అనేక కూల్చివేతలను చేపట్టి యాభై ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న హైడ్రా రానున్న కాలంలో మరింత స్పీడ్ పెంచే విధంగా అడుగులు వేయనున్నట్లు అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రాజకీయ నేతల ఆక్రమణలను కూల్చివేతలను త్వరలో ప్రారంభిస్తారని తెలిసింది. విద్యాసంస్థలను మాత్రం ఏ ఏడాది వేసవి సెలవుల్లో కూల్చివేతలను చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. మధ్యలో అయితే విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడి విద్యాసంవత్సరం నష్టపోయే అవకాశముందని, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేక వస్తుందని భావించి కొంత వెనకడుగు వేసింది. ఈ లోపు న్యాయస్థానంలో వేసిన కేసుల విషయంలోనూ హైడ్రా కొంత సమాచారం ఇచ్చి క్లియర్ చేసుకోవాలని భావిస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఉండటంతో కొంత విరామమిచ్చిన హైడ్రా చట్టపరంగా అన్ని క్లియర్ చేసుకున్న తర్వాతనే ముందుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు న్యాయనిపుణులతో హైడ్రా అధికారులు చర్చిస్తున్నారు

## బిజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం

**ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటెల రాజేందర్**

హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవమహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను ప్రారంభించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసినారు రక్తదానం చేసిన వారికి శాలువా కప్పి సత్కరించారు మంత్రం వారికి సర్టిఫికెట్ అందించారు. ఓల్డ్ నేరేడ్మెట్ లోని ఎస్ ఎస్ గార్డెన్ జరిగిన ఈ లో కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మల్కాజ్గిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎన్ వెంకటేష్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, సీనియర్ నాయకులు వీకే మహేష్ , మాణిక్ రెడ్డి, జగదీష్ గౌడ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి (ప్రజా జ్యోతి)

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లో స్వచ్ఛ కార్పొరేషనే లక్ష్యంగా స్వచ్ఛత ఈ సేవ 2024 కార్యక్రమాన్ని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛ ప్రతిజ్ఞ, స్వచ్ఛ ర్యాలీ, మానవహారం, ఇంటింటికి స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ,అర్పి కవిత ,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవు "ముఖ్యమంత్రి సహాయ నిధి"

**: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి )

125 - గాజులరామారం డివిజన్ నెహ్రు నగర్ కు చెందిన యు. సోమిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చలించి "ముఖ్యమంత్రి సహాయ నిధి" క్రింద 1,10,000/- రూపాయలను మంజూరు చేయించగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

## పుట్టగళ్ల అఖిల్ జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టేషనరీ పండ్లు పంపిణీ

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)

గుర్రంగూడ గ్రామానికి చెందిన పుట్టగళ్ల భాగ్యలక్ష్మి నరసింహ దంపతుల కుమారుడు పుట్టగళ్ల అఖిల్ (25) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టగళ్ల అఖిల్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు సోమవారం అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు,ఎగ్జామ్ ప్యాడ్స్,స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తవిటి రాజేశ్వరి మహేష్ ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తవిటి మహేష్ రాజేశ్వరి మాట్లాడుతూ భాగ్యలక్ష్మీ నరసింహ దంపతులు వారి కుమారుడు అఖిల్ ను చిన్న వయసులోనే కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని లోటు అని కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నానన్నారు. అఖిల్ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ



కార్యక్రమంలో నిఖిల్,సామ్ రెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పాండి పెంటయ్య,పద్మమ్మ,సరస్వతి, పూర్ణచందర్,డాక్టర్ ఇంద్రశేఖర్,డాక్టర్ మహేంద్ర శేఖర్,హై స్కూల్ సిబ్బంది బి. భాగ్యమ్మ, ఎం శ్రీనివాసులు గౌడ్, శిరీష, అటెండర్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మంచినీరు అందించాలి







**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ సిబ్బందికి శిక్షణ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

చేవెళ్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):

గ్రామాలలో ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని అందించాలని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ గ్రామమంచినీటి సిబ్బందికి శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని సోమవారం స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మిషన్ భగీరథ సిబ్బంది ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో నీటిని ఎలా విడుదల చేయాలి పంపులు ఎలా ఉపయోగించాలో తెలిసినప్పటికీ సాంకేతిక పరంగా మారిన టెక్నాలజీకి అనుకూలంగా ముందుకెళ్లాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, డైరెక్టర్లు మల్లేష్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ అధికారులు ఎంపీడీవో హిమబిందు, రూరల్ వాటర్ సప్లై ఎస్ఇ ఆంజనేయులు,ఇఇ రాజేశ్వర్, డిఇ హరిక, డివిజన్ ఏఇలు గీత, స్రవంతి, చంద్ర మోహన్, గంగా గ్రామ మంచినీటి సిబ్బంది పాల్గొన్నారు.

## మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో సీఎం యోగిని కలిసిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)

హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు బృందం లక్నో నగర అధ్యయన పర్యటనకు వెళ్లారు. లక్నో పర్యటనలో పౌర సౌకర్యాలను మెరుగుపరచడం,ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు అందరికీ మరింత సౌకర్యవంతమైన అందించడం, అవసరమైన ఇతర సేవలను మెరుగుపరుచుకోవడం కోసం వారు లక్నో పర్యటనలో అధ్యయనం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో కలుసుకొని మెరుగైన సమ సమాజ స్థాపన కోసం తీసుకోవలసిన చర్యల పై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మన్సూరా బాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, బి.యన్.రెడ్డి కార్పొరేటర్ ముద్దులచ్చిరెడ్డి ఇతర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

-కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి...



కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా జరిగాయి. పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి , జి వి ఆర్, మార్కెట్ కమిటీ బోర్డు మెంబెర్స్ ఫణింద్ర కుమార్, దేవ సహాయం రవి, రేష్మ, దిండి అరవింద్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి,కనకయ్య ముదిరాజ్, నితీష్ గౌడ్, మొయిజ్, రాజు ముదిరాజ్, మనీ,శ్రీకాంత్ గుప్తా, దగడ్ రాజు, సోను, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కుమ్మ బాబురావు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కృతజ్ఞతలు తెలియజేసిన గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక ,వైస్ చైర్మన్ భాస్కర్ చారి



అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద పండ్ల మార్కెట్ గా పేరున్నా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారీలను నియమించడానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (సీఎం ప్రజా వ్యవరాలు)వేం నరేందర్ రెడ్డి,శాసనమండలి సభ్యులు,మాజి మంత్రి పట్నం మహేందర్ రెడ్డిలను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సోమవారం ఉదయం వారి నివాసంలో కలిసి ధన్యవాదములు తెలియజేశారు.వారి వెంట మార్కెట్ డైరక్టర్లు అంజయ్య,మేకం లక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,నరసింహ,బండి మధుసూదన్ రావు,నవరాజ్ గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా,జైపాల్ రెడ్డి,ఇబ్రహీం లు ఉన్నారు.ఈ సందర్భంగా వారు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేసి,మార్కెట్ పాలకవర్గానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు





-ఉప్పల చారిటబుల్ ట్రస్టు కామినేని హాస్పిటల్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో

- మాదాయ పల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

(ప్రజాజ్యోతి సెప్టెంబర్23/ తలకొండపల్లి)

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి లిమాదాయ పల్లి గ్రామంలో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. లిడాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్,కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 225 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిగ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, ఉప సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్,బయ్య గౌరయ్య,బయ్య తిరుపతయ్య, గుళ్ళ శేఖర్,భూషమోని గెలవలయ్య,ముదిగొండ పెంటయ్య,యాదయ్య, కొత్తూరు శేఖర్,శీలం శీను, భూషమోని చంద్రమౌళి, సత్యం గౌడ్,సుల్తాన్ గౌడ్, ముదిగొండ సాయిలు, కడ్తాల రామస్వామి, బుచ్చిబాబు,అఖిల్, తుడుం శ్రీశైలం, ముదిగొండ వినోద్ కుమార్,ముదిగొండ సతీష్,ముదిగొండ శ్రీకాంత్, పత్రికా మిత్రులు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం






-రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో రాజీ పడవచ్చు

-జాతీయ మెగా లోక్-అదాలత్ ను సద్వినియోగపరుచుకోండి

-సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన డబ్బు త్వరగా బాధితులకు అందే విధంగా చూడాలి

-జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి , సెప్టెంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జాతీయ మెగా లోక్-అదాలత్, సైబర్ నేరాలు మరియు ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ గురించి సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 28వ తేది జాతీయ మెగా లోక్- అదాలత్ ను పురస్కరించుకొని వీలైనంతవరకు ఎక్కువ కేసులలో రాజీ కుదిర్చేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో ఇరువర్గాలు రాజీపడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులను క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా బాధితులకు అందేవిధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ విషయమై స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.

# డియుఎస్ యు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్




కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :

దేశ రాజధాని ఢిల్లీ లో జరిగే ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల ప్రచారం లో తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, నాయకులు ప్రచారం లో పాల్గొన్నారు. ఎన్ ఎస్ యూ ఐ తరపున అభ్యర్థులు గా ఉన్న అధ్యక్షులు, కార్యదర్శులు రోనాక్ ఖాత్రి, నమ్రత పాటు ఢిల్లీ లోని పలు కళాశాలలు, హాస్టల్ లలో తిరిగి ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికలకు ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికల లో ఎన్ ఎస్ యు ఐ అభ్యర్థుల విజయం కోసం గొల్ల జాన్ తన అనుచరులతో కలిసి ఢిల్లీ లోని పలు యూనివర్సిటీలో, కళాశాలలో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం లో జాతీయ కార్యదర్శి అభిజిత్, జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర కార్యదర్శి దత్తు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాయికిరణ్, సోహియల్, వెంకటేష్, ఇర్ఫాన్, నాయకులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి మేయర్ తో స్టడీ టూర్ లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి కలిసిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

జిహెచ్ఎంసి లక్నో టూర్ లో భాగంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి తో కలసి జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరియు జి హెచ్ ఎం సి కార్పొరేటర్లతో వెళ్లిన స్టడీ టూర్ లో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో మర్యాదపూర్వకంగా కలిసి అదేవిధంగా లక్నో సిటీకి సంబంధించిన సిటీ అధికారులతో కూడా కలసి వారి విలువైన సమయాన్ని మాకు కేటాయించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యూ పీ సిటీలో ప్లాస్టిక్ కాలుష్య రహిత విధి విధానాలను ప్లాస్టిక్ వాడకుండా తగ్గించి గన్ని బ్యాగులను వాడాలని వారు తయారు చేసే గన్ని బ్యాగులను అందజేసి ఉన్న పరిశ్రమలపై సూచనలు మరియు ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీని చూడాలని అందరికీ భోజనం చేయాలని చెప్పి, వెంటనే లక్నో సిటీలో ఉన్న కార్పొరేషన్ వ్యవస్థలను ప్రతి ఒక్కరిని సమన్వయం చేసి ప్రతిదీ వివరించాలని అధికారులకు ముఖ్యమంత్రి తెలియజేశారని అదేవిధంగా పలు బహుమతులు కూడా అందజేశారని తెలిపారు. స్మార్ట్ ఇంటిగ్రేటెడ్ సిటీగా ట్రాఫిక్ కంట్రోల్ పబ్లిక్ గ్రీవెన్స్ స్పందించే విధానాలు ప్రతి ఒక్కటి హైదరాబాద్ సిటీలో ఉపయోగపడే అద్భుతమైన కళ్ళు



సూచనలు,సలహాలు మరియు అభిప్రాయాలును చర్చించడం జరిగిందని అన్నారు. ఈ పర్యటనలో హైదరాబాద్ స్మార్ట్ సిటీలో ఉన్న మౌనిక సదుపాయాల విధి విధానాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ఎన్నో సలహా సూచనలు అందుకున్నామని వాటన్నిటిని జిహెచ్ఎంసి పరిధిలో పోలీస్, ఎలక్ట్రిసిటీ మరియు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థపై అమలుపరుస్తూ ముందుకు తీసుకెళ్లి హైదరాబాద్ ను అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# అక్రమ వాటర్ ప్లాంట్ ను తక్షణమే తొలగించాలని డిప్యూటీ కలెక్టర్ కు చంద్రారెడ్డి వినతి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్ల ను తక్షణమే తొలగించాలంటూ సోమవారం పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ చంద్రావతిని కలిసి వినతినందిస్తూ విజ్ఞప్తి చేయడంతో పాటుగా ప్రజాపాలనలో దరఖాస్తు చేశారు . అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా నిత్యం లక్షల లీటర్ల తోడేస్తూ మౌళిక వనరులకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇదే విషయం పలుమార్లు సంబంధిత విభాగాల అధికారులకు వినతులు అందించి సమస్యను పరిష్కరించాలని విన్నవించినా అధికారులు మాత్రం వాటర్ ప్లాంట్ లపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్కు కూకట్పల్లి మండల తహసిల్దార్ కు స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసిన వాటర్ ప్లాంట్లను తొలగించడంలో విఫలమవుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పలువురు సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ల నిర్వాహకుల పక్షాన నిలబడడంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఆడింది ఆటగా పాడింది పాటగా నిత్యం లక్షల లీటర్లతో వ్యాపారం చేస్తున్నారు ఒక్క పాపిరెడ్డి నగర్ లోనే సుమారు ఐదు వాటర్ ప్లాంట్ లు యెదేచ్ఛగా కొనసాగుతున్నాయి. రోడ్ నెం.15 బ్లాక్ బి, సి, రోడ్ నెం.16 బ్లాక్ సి తో పాటుగా రోడ్ నెంబర్ 01, బ్లాక్ సి లో మరో వాటర్ ప్లాంట్ అక్రమంగా నడిపిస్తున్నారు. తహసిల్దార్ ఆదేశాలతో ఆర్ఐ వాటర్



ప్లాంట్లను సీజ్ చేసి పరికరాలను ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకువెళ్లిన మరుసటి రోజు సీజీలను తొలగించి సైతం వాటర్ ప్లాంట్లను కొనసాగిస్తున్నారంటే ప్లాంట్లు నిర్వాహకులు ఏ మేర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారో అర్థమవుతుంది . ఇందులో ఒక హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా సీజీలను తొలగించి ప్లాంట్లను నిర్వహిస్తున్న నిర్వాహకులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదీగాక వారికి పూర్తిస్థాయిలో సహకరించడంతో ప్రజలకు చెందాల్సిన మౌలిక వనరులు (భూగర్భ జలాలు) అడుగంటి పోతున్నాయి. నిత్యం బస్తీలో నీటి సమస్యలు పెరుగుతూనే ఉన్నాయని డిప్యూటీ కలెక్టర్ చంద్రావతికి వివరించారు కార్యక్రమంలో బస్తీ నేతలు కె.వి రాజు , భగవంత రెడ్డి ,మొగుళ్లను కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్లో ఘనంగా పోషణ మాసం వారోత్సవాలలో సిడిపిఓ శాంతి రేఖ

(ప్రజాజ్యోతి సెప్టెంబర్23/ తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ప్రాజెక్ట్ తలకొండపల్లి మండలం వెల్జాల్ సెక్టార్ లోని లివెల్జాల్ అంగన్వాడి కేంద్రంలో పోషకార వారోత్సవాల్లో సిడిపిఒ శాంతిరేఖ మాట్లాడుతూ పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు చదువు చెబుతామని చెప్పారు అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,లో సోమవారం పోషణ మాసం నిర్వహించారు ఈ సందర్భంగా పౌష్టికాహారంలో లభించే కూరగాయలు ఆకుకూరలు ప్రదర్శించారు అనంతరం వాటి గురించి వివరించారు పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని చెప్పారు గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు కిషోర్ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సూచించారు కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ రఘు సూపర్వైజర్ తిరుమల డాక్టర్ సైదమ్మ హెచ్ ఈ ఓ ఆంజనేయులు సెక్రెటరీ,శరత్,అంగన్వాడీ టీచర్లు నస్రీన్ బేగం,వసంతలక్ష్మి,



భూషణమ్మ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తల్లులు గర్భిణీలు పాల్గొన్నారు

# కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి...

– సీఐటీయు డిమాండ్...



బాలానగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :

సెప్టెంబర్ 23న బ్లాక్ డే సందర్భంగా బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని బాలానగర్ %ఆ% రోడ్డు లో కార్మికులతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బ్లాక్ డే సందర్భంగా ప్లే కార్డులు పట్టుకుని నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు సీనియర్ నాయకులు బివిన్ సుదర్శన్ మరియు సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులను తుంగలోకి తొక్కి, యాజమాన్యాలు దోచుకునే విధంగా చట్టాలను చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల గొంతు కోస్తుందనని ప్రశ్నించారు. కార్మికులను యాజమాన్యాలు వారికి నచ్చినప్పుడు కార్మికులను తొలిగించేలా చట్టం చేయడం అంటేనే కేంద్ర బీజేపీకి కార్మికులపై ఉన్న ప్రేమ కనిపిస్తుందని అన్నారు. కార్మికుల జీవితాలను చీకట్లో జీవించేలా తెస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయు కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. కార్మికులకు కనీస వేతనాలు రూ.26 లు ఇవ్వాలని ఎన్నో సం. లను నుండి కార్మిక వర్గం పోరాటాలు చేస్తున్నా పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడతో పోతుందని తప్పకుండా కార్మికులు, ప్రజలు తప్పకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వాకి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమిత్ కెపాసిటర్ కార్యదర్శి మల్లేశ్, కార్మికులు లక్ష్మీ, నవనిత, సుగుణ, సబిత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనీఫ్ ను సన్మానించిన ముస్లిం నాయకులు



చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ హనీఫ్ ను సోమవారం చేవెళ్ల ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా, చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీక్, చేవెళ్ల మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లియాఖత్, చేవెళ్ల టౌన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు లయీక్, చేవెళ్ల టౌన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాజపాషా, చేవెళ్ల మైనార్టీ యువ నాయకులు మహమ్మద్ అలీమ్ ఖురేషి, మహమ్మద్ ఫైమీద్, మహమ్మద్ నసీబ్ ఖాన్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లేకుండా రైతులందరికీ రుణాలు ఇవ్వాలి





**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**-బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రుణమాఫీ జరిగిన రైతులందరికీ కొత్త రుణాలు అందజేయాలని, రుణాల మంజూరులో జాప్యం చేయడం సరికాదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో జిల్లాలోని బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రుణమాఫీ లో లబ్ది పొందిన రైతులందరికీ కొత్త రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. రుణ మంజూరులో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంట వెంటనే రైతులకు రుణాల అందజేయాలన్నారు. రుణమాఫీలో లబ్ది పొందిన రైతులకు ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. రుణమాఫీకి, పెన్షన్లు, కు క్రాప్ లోనుకు ముడి పెట్టకుండా కొత్త రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 98 245 మంది రైతులకు రుణమాఫీ



జరిగిందని, వీరిలో 73 514 మంది రైతులు కొత్త రుణాలు ఇవ్వడం జరిగింది అన్నారు. రుణమాఫీ పొందిన వారిలో ఇప్పటివరకు 75% మందికి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, డి సి ఓ కిరణ్ కుమార్. వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# పాడైపోయిన రోడ్లకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**- మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్**
**- రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డిని కలసిన నాయకులు**
**-సత్వరమే చర్యలు చేపట్టాలని ఈఈ, డిఈలకు ఆదేశం**



**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డిని తన కార్యాలయంలో సోమవారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఇతరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. వర్షాల ప్రభావంతో పాడైపోయిన రోడ్ల భద్రతకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాల నేపథ్యంలో మండలంలోని అనేక గ్రామాల్లో అక్కడక్కడ రోడ్లన్నీ దుస్థితికి చేరుకున్నాయని గుంతలమయమైన రోడ్లతో నిత్యం ప్రయాణికులు తీరని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయమై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని చైర్మన్ ను విన్నవించారు. దీంతో స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారుల ద్వారా ఫోన్లో మాట్లాడి రోడ్ల పట్ల గ్రామాల్లో ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా భావించి అవసరమైన చోట్ల రోడ్ల మరమ్మతుల కోసం సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈఈ, డీఈలను ఆదేశించారు. రోడ్ల మరమ్మతుల కోసం అవసరమైన అంచనా విలువల్ని తనకు తెలపాలని సూచించారు. పలువురు నాయకులు చైర్మన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఉరి వేసుకుని మహిళ మృతి భర్త వేధింపులు తట్టుకోలేక

**కల్హేర్ 23 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని సంయుక్త మండలం కల్హేర్ సిర్గాపూర్ పోలీస్ పరిధిలోని కిషన్ నాయక్ తండా కు చెందిన రాథోడ్ జనబాయి: 35 సంవత్సరాలు మృతురాలికి ,నలుగురు పిల్లలు ఉన్నారు , మృతురాలి భర్త నామ్ దేవ్ గత కొన్ని నెలల నుంచి నుండి మద్యానికి బానిస గురి అయి ,భార్యని అనుమానం తో ప్రతి రోజు కొట్టడం,శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెట్టేవాడు,మూడు నెలల కింద బాధ భరించలేక పురుగుల మందు తాగింది ఆస్పత్రిపాలై మృత్యుతో పోరాడి తిరిగి ఇంటికి చేరుకున్న కూడా భర్త తాగుడు మానకుండా అలాగే వేధిస్తుంటే భర్త నాందేవ్ పెట్టే బాధను తట్టుకోలేక నిన్న సాయంత్రం సొంత పంట భూమిలో వద్ద వేప చెట్టు కు ఉరివేసుకొని చనిపోయింది.ఆమె తండ్రి లక్ష్మణ్ రాథోడ్ పిర్యాదు తో మృతురాలి భర్త పై కేసు నమోదు చేయడం జరిగింది మరియు పోలీసుల యొక్క దర్యాప్తు చేయడం జరిగింది ఫిర్యాదును స్వీకరించి మరణం పై విచారణ చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు

# ప్రజా సమస్యలపై అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట డివిజన్ లోని అవంతి నగర్ తోటలో స్థానికుల సమస్యలపై అధికారులు మరియు కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలలోని మంచినీటి సమస్య ఎదురవుతుందని అదేవిధంగా డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీవాసులకు మంచినీళ్ల సరిపోయే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ కోసం తవ్విన రోడ్లకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్



సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, సత్యం , తిరుపతి, నరసింహ రెడ్డి, వెంకటేశ్వరులూ, సుశీలు కుమార్ యాదవ దేవేందర్ , మహేందర్ మరియు జిహెచ్ఎంసి డి .ఈ, వాటర్ వర్క్స్ వి. ప్రకాష్ అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం

**(ప్రజా జ్యోతి సెప్టెంబర్23/ తలకొండపల్లి)**

తలకొండపల్లి మండల పరిధి దేవుని పడకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం సోమవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి దామోదర రాజనర్సింహను మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి కార్యక్రమల గురించి మర్యాద పూర్వంగా కలువడం జరిగింది.ఈ కార్యక్రమం లో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం అంబటి బిక్షపతి రాజమోని శంకర్ పద్మ సత్యం తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల స్వచ్ఛదనంలో అందరూ భాగస్వాములు కావాలి





**– ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**

**– విద్యార్థులకు స్వచ్ఛత హి సేవ పట్ల చిత్రలేఖన పోటీలు**

**– ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**– స్వచ్ఛత హి సేవలో విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ**

**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

యాచారం గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం నిర్వహించిన పోషణ అభియాన్ మాసంలో, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ఎంపీడీవో నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్వచ్ఛత పట్ల విద్యార్థులకు టీచర్లు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా స్వచ్ఛత పట్ల అద్భుతమైన చిత్రలేఖనం ద్వారా ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంపీడీవో బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. స్వచ్ఛదనం సంతరించుకునేలా గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని వివరిస్తూనే విద్యార్థులకు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులచే సామూహిక మానవహారం నిర్వహించి స్వచ్ఛత పట్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. "నేను పరిసరాలను అపరిశుభ్రం చేయను ఇతరులను చేయనివ్వను పరిశుభ్రతను సాధించే పనిలో నేను ఇరుగుపొరుగువారు అందరూ భాగస్వాములయ్యేలా పరిశుభ్రతకు పాటుపడతాము" అని ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం మొండి గౌరెల్లి చింతపట్ల గ్రామ పంచాయతీల్లో నర్సరీలను సందర్శించి మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. మొక్కల పెంపకం పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధలకు రక్షణ కల్పించడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ విఫలం

**–తెలంగాణ అనాధల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బొక్క వెంకటయ్య**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**




అనాధలకు రక్షణ కల్పించడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పూర్తిగా విఫలం అయ్యిందని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య మండి పడ్డారు. ఇందుకు బండ్లగూడజాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లో గల బాలికల అనాధ ఆశ్రమంలో కొత్తగా వచ్చిన కేర్ టేకర్ బాలికలను చిత్రహింసలు పెడుతూ తాను చెప్పిన మాట వినకపోతే దుస్తులు విప్పించి అందులో పనిచేసే ఇద్దరు పురుషుల ఎదుట నిలబెట్టిన సంఘటన నిదర్శనం అన్నారు. ఈ మేరకు సోమవారం సంస్థ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనపై బాలిక చదువుకుంటున్న స్కూల్ ప్రిన్సిపాల్ చొరవతో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ధరఖాస్తులో జరిగిన సంఘటన 100 శాతం ఉంటే 10 శాతం శాతం మాత్రమే కంప్లైంట్ లో రాసారని, అనాధలకు చిన్న పిల్లలకు అన్యాయం చేస్తూ ఎన్.జీ.వో వాళ్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అబ్బాయిల ముందు బట్టలు విప్పించడమే కాకుండా అమ్మాయిలని చూడకూడని ప్లేస్ లో వాతలు పెట్టడం జరిగిందని, కానీ ఈ విషయాన్ని కంప్లైంట్ లో ఎందుకు రాయలేదని మండి పడ్డారు. జేడీ అడ్మిన్ అన్నీ జిల్లాల డీడబ్ల్యూఓలతో మిట్టింగ్ పెట్టి స్పెషల్ రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు కానీ ఎన్నో ప్రాణాలు పోయినా ఇంకా స్పందించడం లేదన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి, సెక్రటరీ, కమీషనర్ అల్ జిల్లలో వున్నా డీడబ్ల్యూఓలు, డీసీపీఓలు, సీడబ్ల్యూసీ కమిటీస్ ఎంచేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప న్యాయం చేయడం ఏమాత్రం లేదన్నారు. సంక్షేమ రాజ్యంలో సన్నాసులుగా వ్యవహారిస్తున్నారని, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల మహబూబ్ నగర్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ హోంలో ఒక అమ్మాయిని కళ్ళు చేతులు కట్టేసి దారుణంగా మానభంగం చేస్తే స్కూల్ టీచర్స్ గుర్తు పట్టి కంప్లేట్ చేశారన్నారు. అదే మహబూబ్ నగర్ హోంలో ఒక అమ్మాయిని కొట్టి చంపేసారని, ఈ మధ్యలో ఒక అమ్మయిని గొంతు కోశారన్నారు. త్వరలో రాష్ట్రంలో మొత్తం అన్నీ సంఘాలతో మాట్లాడి ఉద్యమం మొదలు పెడుతామని హెచ్చరించారు. అధికారులను ఎంత వేడుకొన్న న్యాయం చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

# తప్పిపోయిన యువకుడు తాగడుపు బానిసై

**కల్హేర్ 23 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల్లా సంయుక్త మండలం కల్హేర్ పరిధిలోని సిర్గాపూర్ గ్రామానికి చెందిన మచికూరి శేఖర్ తండ్రి సాయిలు సిర్గాపూర్ యువకుడు ఇతనికి మద్యం తాగే అలవాటు ఉంది, గత 15 రోజుల నుండి తాగుడు మానడం జరిగినట్లు సచ్చిపోయిన యువకుని తండ్రి తెలిపారు ఆనాటి నుండి అప్పుడపుడు పిచ్చి పిచ్చి గా ప్రవర్తించేవాడు. ఆదివారం ఉదయం తన ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు , చుట్టు పక్కల గ్రామాలలో, బందువుల వద్ద వెతికినా అతని ఆచూకీ దోరుకలేదు, ఇంటి నుండి వెళ్ళినపుడు నిలి రంగు షర్ట్, నల్లని పాయింట్ ధరించి ఉన్నాడని తప్పిపోయిన సోదరుడు తెలిపాడు తమ్ముడు మచ్చకూరి విట్టల్ సోమవారం రోజు స్థానిక పోలీస్ స్టేషన్ సిర్గాపూర్ లో ఫిర్యాదు ఇచ్చినారు ఇచ్చిన పిర్యాదు పై పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతోంది. తెలిపారు తప్పి పైన యువకుని ఆచూకీ ఎవరికైనా తెలిసిన చొ చొ కింది ఫోన్ నంబర్స్ కి తెలియచేయగలర సిర్గాపూర్ ఎస్సై ఫోన్ నెంబర్ కు లేక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరు -8712656759.సర్కిల్ ఇన్స్పెక్టర్- 8712656734

# ఘనంగా మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను జన్మదిన వేడుకలను బంజారాహిల్స్ అతని నివాసంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ కేసరి పద్మ సంజీవరెడ్డి. శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఫామేన భీమ్ భరత్. మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. తమాలి మాణయ్య. వెంకటాపురం మహేందర్ రెడ్డి.యెన్కెపల్లి మాజీ ఉప సర్పంచ్ కావలి రమేష్ ముదిరాజ్.యెన్కెపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షులు తల్లారి బిక్షపతి ముదిరాజ్.

# లోక్ అదాలత్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ 128 కేసులు పరిష్కారం

**– జరిమానాల ద్వారా ప్రభుత్వానికి 3 లక్షల 41 వేలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని మున్షిప్ కోర్టులో సోమవారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్ జడ్జి సాంబశివుడు ట్రాఫిక్ సిఐ వెంకటేశం పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో ట్రాఫిక్ పోలీసులకు డ్రంక్ అండ్ డ్రైవ్ 128 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల జరిమానాల ద్వారా ప్రభుత్వానికి 3,41000 వేలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి సాంబశివుడు మాట్లాడుతూ... సత్వర కేసుల పరిష్కారం కొరకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ఈనెల 30 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పొట్ట ప్రశాంత్



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**
మాజీమంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల కాంగ్రెస్ యువ నాయకులు పొట్ట ప్రశాంత్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి మానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలి... ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు...

-మల్కాజ్గిరి ఎంపీ ఇటల రాజేందర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నల్ల చెరువు లో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండీ ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలను కనీస సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండ వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకుటి కోసం పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా నీకు వారి గోస తలుగుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్ రెడ్డి, చంద్రప్రకష్ రెడ్డి నల్ల చెరువు పట్టదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా కరపత్రాలు విడుదల





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 23:**
జోగులాంబ గద్వాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం కర్నూల్ లో సోమవారంనాడు దళిత జర్నలిస్టుల ఫోరం చైతన్య సభ కరపత్రాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా విడుదల చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఏర్పడడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా దళిత జర్నలిస్టులు చాలామంది ఉన్నారు వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఆయన అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ..ఈనెల 27న హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగే రాష్ట్ర చైతన్య సభకు ప్రతి ఒక్క దళిత జర్నలిస్టులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు ఆర్ కిషోరు. జర్నలిస్టులు రంగముని. కురుమన్న. ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భవిష్యత్తు కు వెలుగులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత మల్దకల్ ఎస్సై నందికర్

-లైంగిక వేధింపుల పై మౌనం వీడండి పోలీస్ సహాయం పొంద%శీ%డి

**గద్వాల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సులో ఎస్ఐ నందికర్ మాట్లాడుతూ, బాలికల మంచి భవిష్యత్తు కు వెలుగులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని మరియు వారు ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గుర్రైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేదింపుల నుండి బయట పడాలని ఎస్ఐ నందీకర్ అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీటి.శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు బాలికల పై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు అష్కారం ఉంది, అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు,వాటి శిక్షలు,తద్వారా భవిష్యత్తు లో వచ్చే జాబ్స్ కోల్పోవడం,స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం,చదువు ప్రాముఖ్యత,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు సిబండి ఆద్వర్యంలో మల్దకల్ జూనియర్ కాలేజీ నిర్వహించిన పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సు కు ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ,బాలికల బంగారు భవిష్యత్తు కు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు.బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని,శ్రద్ధ తో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని,ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలని అన్నారు. బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడం తో పాటు భవిష్యత్తు లో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హుతలు కోల్పోతారని, అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు.తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని,వారి ప్రవర్తన లో వచ్చే మార్పులను గమనించాలని,రోజు వారిగా వారు కళాశాలకు లేదా పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు వారు ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు అనే విషయాలు గమనించాలని, తల్లీ దండ్రులు పిల్లలతో రోజు మాట్లాడుతూ,వారి సమస్యలనూ ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల బాలికలు తమ సమస్యలనూ స్వేచ్ఛగా చెప్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు అవసరం మేరకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు అయి విద్యార్థులు బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచించారు.బాలికలు లేదా మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదాషి టీం నంబర్ 8712670312లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలియజేశారు.జిల్లా లో బాలికలు,మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది, అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఆహ్వానం

**అలంపూర్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో జరిగే దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారికి ఆహ్వానం పలికారు.జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ఈఓ పురెండర్ కుమార్, ఆలయ ప్రధనార్చకులు ఆనందు శర్మ లు సోమవారం హైదరాబాద్ లోని సిఎస్ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.



# మార్కెట్ కు తీసుకొచ్చే సరుకును అరబెట్టి తీసుకురావాలి



-మార్కెట్ చైర్మన్ కుర్వ నల్ల హనుమంత



**గద్వాల్( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23 :**

సోమవారం రోజున గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కే.నల్ల హనుమంత పర్యటించి రైతులతో మాట్లాడారు. మార్కెట్ కు తీసుకువచ్చిన వేరుశెనగ మరియు ఆముదం సరుకును పరిశీలించారు. రైతులు మార్కెట్ కు తీసుకువచ్చే ముందు సరుకును అరబెట్టి, శుభ్రపరచి తీసుకురావాలని రైతులకు తెలియజేశారు. సోమవారం రోజున మార్కెట్ కు 4790 బస్తాల వేరుశనగ,210 బస్తాల ఆముదాలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి నరసింహ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త కురుమన్న, డైరెక్టర్లు సి. అంజనేయులు రజక , తిరుపతన్న,లలితమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# దప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించాలి

-తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కళాకారులు




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ (23 ప్రజా జ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిన దప్పు కళాకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని దప్పు కళాకారుల సంఘం మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం నాగర్ కర్నూలు జిల్లాలోని తిమ్మాజిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు పలు గ్రామాలకు చెందిన డబ్బు కళాకారులు చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు తమకు నెలకు 8000 జీవన భృతి చెల్లించాలని 50 ఏళ్లు పైబడిన దప్పు కళాకారులకు 3000 ఆసరా పింఛన్ ఇవ్వాలన్నారు ప్రతి కళాకారునికి ఇందిరమ్మ ఇండ్లు పిల్లలకు ప్రభుత్వమే విద్యా వైద్య సదుపాయం కల్పించాలన్నారు దప్పు కళాకారులందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇప్పించి జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు,గ్రామపంచాయతీలలో చాటింపు చేసే కళాకారులకు ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, అనంతరం కళాకారులు పెద్ద ఎత్తున దప్పు సప్పుడు చేస్తూ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వెళ్లి తహసిల్దార్ రామకృష్ణయ్య కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్ కుమార్, నాయకులు కొత్త వెంకటేష్,మారికల్ గ్రామ మాజీ సర్పంచ్ హన్మంతు, కళాకారులకు మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో దప్పు కళాకారుల సంఘం నాయకులు రామస్వామి రాజు మనోహర్ శంకర్ నర్సింలు తదితరులు ఉన్నారు.


# సాంఘీక సంక్షేమ హస్టళ్ళ సమస్యలు పరిష్కరించాలి



-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**రాయపూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

గజ్వేల్ ఎస్సీ హస్టల్ తో పాటు జిల్లాలోని సాంఘీక సంక్షేమ హస్టళ్ళ సమస్యలను పరిష్కరించాలని సోమవారం నాడు సిద్దిపేట్ కలెక్టర్ కార్యాలయంలో గ్రివెన్స్ లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అధికారులను కొరారు.ఈ సందర్భంగా వారికి దృష్టికి గజ్వేల్ ఎస్టీ హస్టల్ లో స్లాబ్ పెచ్చులూడినాయి,కిటికిలు విరిగాయి,ట్రంక్ పెట్టెలు,గ్లాసులివ్వలేదని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ కాస్మోటిక్ చార్జిలు చెల్లించాలని, శిధిలావస్థలో ఉన్న హస్టల్ లు, అద్దె భవనాలలో నడుపుతున్న హస్టళ్ళ కు నూతన భవనాలు నిర్మించాలని,స్థానికంగా ఉండని వార్డెన్ లపై చర్యతీసుకొవాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తి చేయాలని కొరారు. హస్టల్ విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం శానిటైజ్ చేయాలని,ట్యూటర్స్ ను నియమించాలని,మెను ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టెవిధంగా అధికారులను అదేశించాలని కొరారు.


DALIT BAHUJAN FRONT (DBF)
Vill: Anantharao pally
Mandal:Gajwel - Dist Siddipet 502278
Mail:yegondaswami007@gmail.com
Mobile No:9851616107
DASARI YEGONDA SWAMI M.Sc
DBF State Secretary
Date: 23/09/2024
Place: Siddipet

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ సిద్ధిపేట్ గారికి..

•పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలి.
•శిథిలావస్థలో ఉన్న హాస్టల్ లకు నూతన భవనాలు నిర్మించాలి.
•అద్దె భవనాలలో ఉన్న హాస్టల్ లకు పక్కా భవనాలు నిర్మించాలి.
•స్థానికంగా ఉండని వార్డెన్ లపై చర్య తీసుకోవాలి.
•ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టు లను భర్తీ చేయాలి.

Copy to:
1.సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా అధికారి సిద్ధిపేట్ గారికి.

దాసరి ఏగొండ స్వామి
(డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి)

# ధర్మసాగర్ ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ధర్మసాగర్ గ్రామస్తులు



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన ధర్మసాగర్ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని సోమవారం గ్రామస్తులు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో 570 జనాభా ఉందన్నారు.పరిపాలన అభివృద్ధి సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, భోజి రెడ్డి, కాశీనాథ్,యాదయ్య, జంగా రెడ్డి, మల్లారెడ్డి ,రామ్ రెడ్డి, రాజశేఖర్, కాంత్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పరీక్ష




**(ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 23 వంగూరు**

ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరులో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు వారికి గర్భిణీగా ఉన్నప్పుడటి నుండి సురక్షితంగా ప్రసవం జరిగే వరకు, ప్రతీ ప్రసవము ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని మరియు ప్రసవానంతరం తల్లీబిడ్డల ఆరోగ్యము గురించి తగిన ఏర్పాట్లు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, మరియు ప్రతీ సోమవారము నాడు మ?ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరులో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రుతి హెల్త్ సూపర్ వైజర్ పద్మ, నర్సింగ్ ఆఫీసర్ శైలజ మరియు ఆశా కార్యకర్త సూర్యకళ తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దారుకు రేషన్ డీలర్లు సన్మానం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 23:**

అలంపూర్ ఉండవెల్లి మండలం నూతనముగా వచ్చినా తహసిల్దార్ హరికృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారంరోజున మండల రేషన్ డీలర్లు తహసిల్దార్ కార్యాలయంలో హరికృష్ణ కు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానంచేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు, రామాంజనేయులు, సర్దార్,విజయ్, బాలకృష్ణ,ఖాజా,కాశీం, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూమిని ధరణిలో నమోదు చేయాలి



**జగదేవపూర్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో తిరుమలాయా దేవాలయ భూములను కాపాడాలని, దరణిలో నమోదు చేయాలని కోరుతూ సోమవారం గ్రామానికి చెందిన ఆలయ ట్రస్ట్ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 266, 267 సర్వే నంబర్లలో ఉన్న 15 ఎకరాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దరణిలో దేవాలయ భూమిని నమోదు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో సభ్యులు సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి, నర్సమ్మ, నర్సింలు, రాంరెడ్డి, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పై జరిగే లైంగిక నేరల పై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎస్ఐ







**-పిల్లల భవిష్యత్తుకు వెలుగులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**-లైంగిక వేధింపుల పై మౌనం వీడండి పోలీస్ సహాయం పొందండి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 23:**

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ ఎర్రవలి మండల కేంద్రములో సరస్వతి స్కూల్ లో జిల్లా ఎస్పి టి,శ్రీనివాసరావు ఆదేశాలమేరకు,పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సులో ఇటిక్యాల ఎస్ఐ వి.వెంకటేష్.పాల్గొన్న అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ..బాలికలకు మంచి భవిష్యత్తుకు వెలుగులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారిని ప్రోత్సహించాలని మరియు వారు ఏలాంటి వేదింపులకు గురైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేదింపుల నుండి బయట పడాలని ఎస్ఐ వి.వెంకటేశ్ అన్నారు.బాలికలపై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు అష్కారంఉంది,అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు,తర్వాత భవిష్యత్తులో వచ్చే జాబ్స్ కోల్పోవడం,స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం,చదువు ప్రాముఖ్యత,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు ఇటిక్యాల ఎస్ఐ వి.వెంకటేష్ ఆద్వర్యంలో పట్టణం లోని సరస్వతి స్కూల్ ఎర్రవల్లిలో నిర్వహించారు.బాలికల బంగారు భవిష్యత్తుకు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు. బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని శ్రద్ధతో ప్రణాళిక తో,చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ కృషి చెయ్యాలని అన్నారు. బాలికలపై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడంతో పాటు భవిష్యత్తులో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హతలు కోల్పోతారని,అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు.తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని,వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలని,రోజు వారిగా వారు కళాశాలకు లేదా పాఠశాలకు వెళు న్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు వారు ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు అనే విషయాలు గమనించాలని,తల్లీ దండ్రులు పిల్లలతో రోజు సమస్యలనూ ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల బాలికలు తమ సమస్యలనూ స్వేచ్ఛగా చెప్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు అవసరం మేరకు మొబైల్స్ వాడాలని అనవసరంగా దుర్వినియోగం చేయొద్దని,చెడు వ్యసనాలకు అలవాటు అయి విద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు.బాలికలు లేదా మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షి టీంనంకు 8712670312 లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఆక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలియజేశారు.జిల్లాలో బాలికలు,మహిళలపై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది,అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కథల పుస్తకాలు బహూకరణ




**చిన్నకోడూర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

మండల పరిధి అనంతసాగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పాఠ్య పుస్తకాల తో పాటు విద్యార్థులకు కథల పుస్తకాలు చదవాలని కథల పాఠ్యపుస్తకాల వలన విద్యార్థుల సృజనాత్మకమైన నైతిక మానవత్వం నిజాయితీలాంటి సుగుణాలు అలవాడుతాయాని. సుగుణ సాహితి సమితి కన్వీనర్ బి.దుర్గయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ రచయిత్రి డాక్టర్ .సిరి రాసిన. మంచి ఉయ్యాల.. బాలల కథల పుస్తకాలను విద్యార్థులకు సుగుణ సాహిత్య సమితి సిద్దిపేట ఆధ్వర్యంలో బహూకరించారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు రామస్వామి ,శ్రీదేవి ,సాంబయ్య, కవిత ,నరేష్ ,పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లా కేంద్రం లో సోమవారం సిద్దిపేట వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ కార్యక్రమంలో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా అధ్యక్షురాలు మర్యాల వాణి మాట్లాడుతూ వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో దుప్పట్లను పంపిణీ చేసినట్లు అధ్యక్షురాలు మర్యాల వాణి వివరించారు. కార్యక్రమంలో కవిత, ఉమారాణి, జయలక్ష్మి, అనిత, పద్మ పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల పై అవగాహన






-సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంతా బాగుంటుంది

-మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత

-అపరిచిత వ్యక్తులు యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మొద్దు

-దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్.

రాయపోల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి

మహిళల భద్రతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మహిళల భద్రతే మా కర్తవ్యంగా పనిచేస్తామని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళ రక్షణ, సైబర్ నేరాలు, నూతన చట్టాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై గజ్వేల్ షీ టీం, దౌల్తాబాద్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకం జీవితంలో మళ్లీ ఎప్పుడు రాదు ఏం సాధించాలన్నా ఇప్పటి నుండే ప్రణాళికలు తయారు చేసుకోవాలి. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దన్నారు.సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలన్నారు.డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు.లేనిపక్షంలో డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషయ్య, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొమురవెల్లి,సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి)

కొమురవెల్లి మండలం అయినాపూర్ జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2007,2008వ సంవత్సరంలో పదో తరగతి 10వ తరగతి.చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థులు దాదాపు 16సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిశారు.నాడు పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఒకరిని ఒకరు పలుకరించుకున్నారు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలవేసి శాలువాతో సత్కారించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. బృందం, విద్యార్థులు సోమ సంపత్, కనకరాజు. కృష్ణ ప్రశాంత్, ఎస్ సుమలత పవిత్ర శ్యామల ,విద్యార్థుల బృందంతదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 25 ను సవరించాలి

**- పిఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్రామ్ రెడ్డి డిమాండ్**

జగదేవపూర్,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)



జీఓ 25 ను సవరించాలని జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్ లు అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్యన జరిగిన ఎస్జీటీ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి అయినా కొంతమంది ఉపాధ్యాయులు రిలీవర్సు లేక పాత స్కూల్లోనే పనిచేస్తున్నారని చెప్పారు. ఇది పూర్తి కాకముందే ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించిన జీవో 25 ను జారీ చేసిందన్నారు. ఆ జీవోలో పదికి ఎక్కువగా విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలలకు రెండవ పోస్ట్ కేటాయించడం మంచి పరిణామమే అయినా ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి సమతూకంగా లేకపోవడం వల్ల ప్రభుత్వం మరొకసారి పునరాలోచించని కోరారు. వెంటనే ఆ జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. దీనివలన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై తీవ్రమైనటువంటి ఒత్తిడి పెరిగి ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రాథమిక పాఠశాల మూలాలు బాగుంటేనే ఉన్నత పాఠశాల బాగుంటాయని, ప్రభుత్వం పాఠశాలలకు ఎన్నో రకాల మౌలిక సదుపాయాలు కల్పించిన, ప్రాథమిక పాఠశాలలు మెరుగుపడాలంటే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలన్నారు. పాఠశాల అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించినటువంటి విషయాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రతిరోజు రెండు గంటల సమయాన్ని కేటాయించాలని, మెసేజ్ పెట్టని యెడల మండల విద్యాధికారి, కాంప్లెక్స్ నుండి ఫోన్ వస్తుందన్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న ప్రాథమిక పాఠశాలలో వారి బాధ వర్ణనాతీతమని, ప్రభుత్వం విద్యావ్యవస్థ బాగుండాలనే ఉద్దేశంతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయడము శుభ పరిణామం చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, మండల కార్యవర్గ సభ్యులు నగేష్, భగవాన్ రెడ్డి, అనురాధ, రంజిత్ కుమార్, విజయలక్ష్మి, గోపికల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 81 దరఖాస్తులు



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి లో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి వినతులు ఆయా శాఖల అధికారులు అర్జీ దారులు మళ్లీ అర్జీ పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించి న్యాయం చేయ్యాలన్నారు.భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు మొత్తం దరఖాస్తులు 81 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీపీఎం నాయకుల అక్రమాలను బయటపెడుతాం



చేర్యాల ప్రజాజ్యోతి:

చేర్యాల పట్టణ కేంద్రం లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాను గౌడ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాయకులు ఆముదాల మల్లారెడ్డికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి విమర్శించే అర్హత లేదన్నారు. వ్యక్తిగత విమర్శలు మానుకొని ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. మరోసారి విమర్శిస్తే సిపిఎం నాయకులు అక్రమాలు బయట పెడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో చేర్యాల మండల సోషల్ మీడియా అందె నాని మైనార్టీ జోవహరుద్దీన్ బండి శ్రీనివాస్ గూడేపు మైసయ్య గూడేపు భూపతి చింతల వెంకటేష్ కీసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**
సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో సోమవారం 500 రూపాయలకే గ్యాస్ సీలిండర్ మంజూరు పత్రాలను గ్రామ కాంగ్రెస్ నాయకులు గడప గడపకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా 500రూపాయలకే LPG గ్యాస్ సీలిండర్ అందజేసి ఇచ్చినా మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఇచ్చిన ప్రతి గ్యారంటీ నెరవేరుస్తూ వస్తుందాన్ని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో %చీూఖ×% మండల అధ్యక్షులు గ్యార రఘుపతి మహారాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల వెంకటి, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంపంగి నవీన్, ప్రధానకార్యదర్శి తాడేపు లింగం, గొడుగు రామచంద్రం, సంయోద్దీన్,సంపంగి బుగ్గరాజు, గొడుగు బాలరాజ్, బండి కనకయ్య,క్యాతం చంద్రయ్య, గ్యార లింగం,పంది నరసింహులు మరియు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో సత్తా చాటిన సర్ సివి రామన్ విద్యార్థిని

**-జిల్లా స్థాయిలో చరణికి ప్రథమ బహుమతి**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
శ్రీ చిన్న జీయర్ స్వామి నిర్వహిస్తున్న ముచ్చింతల్లోని ఆధ్యాత్మిక కేంద్రమైన వికాస తరంగిణి, ట్రస్మా వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో హుస్నాబాద్ పట్టణంలోని సివి రామన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని కంసాని చరణి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. శ్రీ చిన్న జీయర్ స్వామి హస్తాల మీదుగా ప్రశంసాపత్రం తోపాటు నగదు బహుమతి 3వేల రూపాయలు అందుకున్నది. విద్యార్థిని జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కాయిత నారాయణ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని, విద్యార్థిగా నిరంతరం పుస్తక పఠనం ద్వారా ఇలాంటి విజయాలు ఎన్నైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చరణిని అభినందించారు.

# మాజీ ఎంపిపి కుటుంబానికి పరామర్శ

**-సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**హుస్నాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన హుస్నాబాద్ మాజీ ఎంపిపి తాడ సత్యనారాయణ అనారోగ్యంతో ఇటీవల మరణించాడని తెలిసి సోమవారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తాడ సత్యనారాయణ సతీమణి హైమవతిదేవిని పరమార్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ఆయన చిత్రా పటానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇటీవల డెంగ్యూ జ్వరంతో భాదపడుతు మరణించిన మైదంశెట్టి నక్షత్ర హాసిని చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు మైదంశెట్టి స్రవంతి, మల్లికార్జున్, వీరన్న, రాజ్యలక్ష్మిని చాడ వెంకటరెడ్డి ఓదార్చి మనోధైర్యం కల్పించారు.చాడ వెంకటరెడ్డి వెంట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కౌన్సిల్



సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్ ఉన్నారు.

# కోహెడలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన





**-రోడ్లు మరియు హై లెవెల్ బ్రిడ్జ్ కొరకు నిధులు విడుదల**

**కోహెడ,సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**
కోహెడ మండలంలో సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. శనిగరం చెరువులో గంగమ్మ కి పసుపు, కుంకుమ పూలు వేసి పూజలు చేశారు. గుట్ట నుండి వరద నీరు గ్రామంలోకి, హాస్టల్ లోకి వస్తుందని, పలు సమస్యలపై మంత్రికి శనిగరం గ్రామస్తులు వివరించారు. గుట్ట నుండి వచ్చే నీటిని ప్రోక్లెయిన్ ద్వారా డ్రెయిన్ సిస్టమ్ ద్వారా పంపించాలని, మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం బీసీ హాస్టల్ ను మంత్రి సందర్శించారు. వారికి అందుతున్న ఆహారం, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో బోర్ కావాలని, టాయిలెట్స్ ఇబ్బంది ఉందన్న సిబ్బంది వెంటనే అధికారులతో మాట్లాడి హాస్టల్ లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తంగలపల్లిలో డబుల్ రోడ్డు పనులకు విద్యుత్ స్తంభాలు షిఫ్టడ్ కోసం, ఇప్పటికే 5 లక్షలు మంజూరు చేసినప్పటికీ పనుల అలస్యంపై అధికారుల వివరణ కోరారు. పనిలో అలసత్వం పనికిరాదన్నారు. పోల్స్ త్వరగా షిఫ్ట్ చేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కోహెడ మండలంలోని, రోడ్ల నిర్మాణానికి 482.48లక్షల నిధుల మంజూరు.. గోట్లమిట్ట - నారాయణపూర్ మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 91.55 లక్షలు. కోహెడ - మైసంపల్లి (వయా షేర్ అలీ నగర్ ,సీసీ పల్లి ,కచాపూర్) 57.00 లక్షలు. Pwd రోడ్డు నుండి బస్వాపూర్ - కోహెడ (వయ ధర్మసాగర్ పల్లి, మోతిరం తండ, చంద్రనాయక్ తండా,ఆరేపల్లి) బిటి రోడ్డు రెన్వల్ కోసం 281. 83 లక్షలు. నారాయణపూర్ - శ్రీరాములపల్లి బిటి రోడ్డు రెన్వల్ కోసం 52.10 లక్షలు. నారాయణపూర్, శ్రీరాముల పల్లి, కోహెడ లకి బిటి రోడ్లు మంజూరు అయ్యాయని, గిట్లమిట్ట - నారాయణపూర్ మధ్య హైలెవల్ బ్రిడ్జి మంజూరు అయినట్టు గ్రామస్థులకు మంత్రి ప్రభాకర్ తెలిపారు. పల్లికాయ సబ్సిడీ రాలేదని రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.. అధికారులతో మాట్లాడారు. పర్యటనలో కొహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, వేల్పుల వెంకటస్వామి, అబ్దుల్ రఫీ,ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మార్వో ,ఎంపిడివో, ఇతర అధికారులున్నారు.

# మండలస్థాయి ఆటలపోటిలో గెలుపొందిన కట్కూర్ విద్యార్థులు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట మండలం జడ్పిహెచ్ఎస్ గౌరవెల్లిలో నిర్వహించిన ఆటల పోటీలలో జడ్పిహెచ్ఎస్ కట్కూర్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు మండల స్థాయి సీనియర్, జూనియర్ కబడ్డీలో ప్రథమ బహుమతిని, వాలీబాల్ లో బాలికలు ద్వితీయ బహుమతిని గెలుపొందడం జరిగింది.



# నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణానికి 60 కోట్ల నిధులు మంజూరు

**-పంచాయతీ రాజ్ ఎంఆర్ఆర్ గ్రాంట్ల కింద 10 కోట్లు**

**-పంచాయతీ రాజ్ సిఆర్ఆర్ గ్రాంట్ల కింద 50 కోట్లు నిధులు విడుదల**

**-ఇచ్చిన మాట ప్రకారం కొద్దీనెలల్లోనే ప్రగతిపథంలో హుస్నాబాద్**

**-రోడ్లు లేని గ్రామం ఉండదన్న మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ నియోజకవర్గానికి రోడ్లు, బ్రిడ్జి ల నిర్మాణానికి 60 కోట్లు విడుదలైనట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం వెల్లడించారు. గత ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం కొద్ది నెలలలోనే హుస్నాబాద్ ప్రగతి పథంలో ముందుకెళ్తుందని అన్నారు. నియోజకవర్గంలో రోడ్డు లేని గ్రామాలు ఉండవని తెలిపారు. ఎంఆర్ఆర్ గ్రాంట్ల కింద మంజూరైన రోడ్ల వివరాలు వెల్లడించారు. వి సైదాపూర్ మండలం జడ్పీ రోడ్ రాములపల్లి నుండిఎల్లంపల్లి ఎక్స్ రోడ్డుకు 88 లక్షలు, ఘనపూర్ నుండి అక్కన్నార్ వరకు 23.07 లక్షలు, చిగురు మామిడి మండలం చిగురు మామిడి ఆర్అండ్ బి రోడ్డు నుండి వయా లంబాడి పల్లి ముదిమాణిక్యం వరకు 122.00 లక్షలు, గాగిరెడ్డి పల్లి నుండి వయా బరిగెలపల్లి మీదుగా లంబాడి పల్లి వరకు 28.00 లక్షలు, సుందరగిరి ఎక్స్ రోడ్డు నుండి ఉల్లంపల్లి, మడత వరకు 10.00 లక్షలు, భీమదేవరపల్లి మండలం మల్లారం పిడబ్ల్యుడి ఎక్స్ రోడ్డు ( వయా రసూల్ పల్లి) 86.00 లక్షలు, ఆర్అండ్ బీ రోడ్డు హవదార్ పల్లి - ఎర్రబెల్లి 37.00 లక్షలు, ఎల్కతుర్తి మండలం దండేపల్లి నుండి దేశరాజ్ పల్లి 102.00 లక్షలు, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం బిటి రేనివల్ -ఆర్ వై ఎఫ్ మడత (ఉల్లపల్లి) -హుస్నాబాద్ పిడబ్ల్యుడి 170.00 లక్షలు, కోహెడ మండలం బిటి రోడ్డు రేనివల్ పిడబ్ల్యుడి రోడ్డు - బస్వాపూర్ - కోహెడ (వయా ధర్మసాగర్ పల్లి, మోతిరాం తండా, చంద్రానాయక్ తండా,అరేపల్లి) - 281.83 లక్షలు, కోహెడ బిటి రోడ్డు రెనివల్ నారాయణపూర్ - శ్రీరాముల పల్లి 52.10 లక్షలు మంజూరు అయినట్లు వెల్లడించారు. పిఆర్ ఆర్ డి (రోడ్స్) కింద హుస్నాబాద్ మండలం నాగరం - మహ్మదాపూర్ ( వయా ఉమ్మాపూర్) 277.00 లక్షలు,హుస్నాబాద్ మండలం తోటపల్లి - పూసవర్లపల్లి 257.00 లక్షలు, హుస్నాబాద్ మండలం అంభయ్య పల్లి ఆమ్లెట్ గ్రామం బంజేరుపల్లి - పందిల్ల (వయ గొల్లపల్లి ఆమ్లెట్ గ్రామం పందిల్ల) 247.00 లక్షలు, హుస్నాబాద్ మండలం పొట్లపల్లి - పర్వేద 207.00 లక్షలు, సైదాపూర్ మండలం బిటి రోడ్డు అమ్మనగుర్తి - వంగర ఎక్స రోడ్డు (వయ గుండ్లపల్లి , కషాతుర్క కాలని) 317.00 లక్షలు, చిగురు మామిడి మండలం బి టి ఆర్ వై ఎఫ్ సుందరగిరి - చిగురు మామిడి ఎక్స్ రోడ్డు (వయా బంజేరుపల్లి) 222.00 లక్షలు, భీమదేవరపల్లి మండలం ముత్తారం - గట్ల నర్సింగాపురం ఎక్స్ రోడ్డు (లంబాడి తండా) 374.00 లక్షలు, భీమదేవరపల్లి మండలం మల్కనూరు ఎస్బిహెచ్ - కొత్తపల్లి ఎక్స్ రోడ్డు 135.00 లక్షలు, భీమదేవరపల్లి మండలం కొప్పురు - కొత్తపల్లి రోడ్డు - 117.00 లక్షలు, దామెర - కొత్తపల్లి రోడ్డు - 347.00 లక్షలు, జెడ్ పి హెచ్ ఎస్ దామెరా - జెడ్పి రోడ్డు (బైపాస్ రోడ్డు) - 87.00 లక్షలు, చిగురు మామిడి మండలం చిగురు మామిడి - పీచుపల్లి రోడ్డు 297.00 లక్షలు, చిగురు మామిడి మండలం చిగురు మామిడి బై పాస్ రోడ్డు - రెకొండ రోడ్డు (0/0 %శీ% 2/0) 197.00 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజవర్గంలో పలు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని కోహెడ మండలం గోట్లమిట్ట - నారాయణపూర్ ( హైలెవల్ బ్రిడ్జి) నిర్మాణానికి 91.55 లక్షలు, కోహెడ మండలం కోహెడ - మైసంపల్లి (షేర్ అలి నగర్ ,సీసీ పల్లి ,కచాపూర్) సిడి వర్క్స్ కోసం 57.00 లక్షలు, చిగురు మామిడి మండలం, లంబాడీ పల్లి - పీచూపల్లి (వయ గొలివెంకన్న పల్లి) 77.00 లక్షలు, చిగురు మామిడి మండలం రోడ్డు చిగురు మామిడి - పీచుపల్లి 57.00 లక్షలు, వి. సైదాపూర్ మండలం పేర్కపల్లి - దుద్దెనపల్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం 347.45 లక్షలు, వి. సైదాపూర్ మండలం ఘనపూర్ - ఆకునూరు 7వ వార్డు 57.00 లక్షలు, వి. సైదాపూర్ మండలం పెర్కపల్లి - వెంకేపల్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం 347.00 లక్షలు, భీమదేవరపల్లి మండలం ఎర్రగడ్డ వంగర గ్రామం కల్వర్టు నిర్మాణం హైలెవల్ బ్రిడ్జి కొరకు 87.00 లక్షలు, ఎల్కతుర్తి మండలం జడ్పీ రోడ్డు - బావుపేట్ బండ్ కాజ్ వే నిర్మాణం కొరకు 32.00 లక్షలు, ఎల్కతుర్తి మండలం జడ్పీ రోడ్డు - బావుపేట శ్మశానవాటిక పైప్ కల్వర్టు నిర్మాణం కొరకు 52.00 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా పెండింగ్ లో ఉన్న రోడ్లు ఇతర పనులు రెండవ విడతలో మంజూరు అయ్యేలా చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున ఒకేసారి పెద్ద మొత్తం లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అవడం పట్ల హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించండి

**-సిపిఐ ఉద్యమకారుల ఆధ్వర్యంలో డిఏఓ కు వినతిపత్రం**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సిపిఐ ఉద్యమకారుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ డిఏఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసి పోరాటంలో పోలీసుల కేసుల పాలైన ఉద్యమ కారులను గురించిన కాంగ్రెస్ రెవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గడిపె మల్లేశ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల జిల్లా కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ప్రతి ఉద్యమకారునికి 25 వేల రూపాయల పెన్షన్ ఆరోగ్య పరమైన హెల్త్ కార్డులు పిల్లలకు ఉచిత విద్య, ఉచిత బస్ ప్రయాణం అంత్యోదయ కార్డులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అర్హతలను బట్టి ఉద్యోగాలు ఇచ్చి స్వాతంత్ర్య సమర యోధులవలే సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారులు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, గంగం శ్రావణ్ కుమార్, మహమ్మద్ అంకుషావలి, రోల్ల భాగ్యలక్ష్మి , చోక్కం ఎల్లవ్వ, మెడవెని సారయ్య, గౌడ ఎల్లయ్య, గడిపె బాలయ్య, గూడెపు చిన్న సాయిలు, జనవేని తిరుపతి, ఎనగందుల బాబు, వెంకటేష్ ఎండి అమిధ్, మామిడి మొగిలి, భూమ సదానందం, తాటిపల్లి శంకరయ్య, బొజ్జ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు



**యాలాల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి జన్మదినాన్ని హైదరాబాదులోని వారి నివాసంలో మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. , మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, , అనంతయ్య ముదిరాజ్, లతోపాటు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి జన్మదిన జరుపుకొని ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని భగవంతుని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. మరిన్ని గొప్ప పదవులు పొంది ప్రజాసేవలో చిరస్థాయిగా ప్రజా హృదయాల్లో నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**



జిల్లా లో ప్రజావాణి ద్వార వచ్చే దరకాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ వాసుచంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల స్థాయిలో ఈరోజు వ్యాసరచన పోటీలు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23 :



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి లో భాగంగా ఆమె జ్ఞప్తకర్థం సందర్భంగా ఈ రోజు ఉదయం 10. గంటలకు జడ్.పి.హెచ్.ఎస్ చౌడాపూర్ ఉన్నంత పాఠశాలలో చౌడాపూర్ మండల స్థాయిలో 6.వ తరగతి నుంచి 10.వ తరగతి విద్యార్థులకు క్విజ్ టాలెంట్ పరీక్షలు యూవజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడును ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు (1)మొదటి బహుమతి( 2) రెండవ బహుమతి (3) వ బహుమతి. అందజేయబడతాయి కావున మండల కేంద్రం లో ఉన్న విద్యార్థులు అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరనీ చౌడాపూర్ యూవజన సంఘాల నాయకులు బి.వెంకటేష్,పి.అశోక్,బి.శ్రీను,యాదయ్య,శివకుమార్,రాము,నసిర్,బాల ు,మణికంఠ,కృష్ణయ్య,హనుమంతు యువజన సంఘ నాయకులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు వెల్లువ



యాలాల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి జన్మదినాన్ని హైదరాబాదులోని వారి నివాసంలో మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. అగ్గనూర్ మాజీ సర్పంచ్ బీమప్ప, పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఉప్పరి వెంకటయ్య ఉప్పర అశోక్ గాండ్ల వీరేశం మంగలి హనుమంతు లతోపాటు నాయకులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి జన్మదిన జరుపుకొని ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని భగవంతుని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. మరిన్ని గొప్ప పదవులు పొంది ప్రజాసేవలో చిరస్థాయిగా ప్రజా హృదయాల్లో నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

# రాయలసీమ ఫ్యాక్షన్ ను తలదన్నేలా రేవంత్ రెడ్డి పాలన

-ఇందిరమ్మ పాలన అంటే విపక్ష ఎమ్మెల్యేల ఇండ్లపై దాడులా..?

-వైద్యంపై నిలదీస్తే నిరంకుశత్వం.. అరెస్టుల పర్వమా..?

-సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):



ఇందిరమ్మ పాలనను తెస్తామని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో, రాయలసీమ ఫ్యాక్షన్ ను తలదన్నేలా రాక్షస పాలన కొనసాగిస్తుందని, విపక్ష ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి వారి ఇండ్లపై దాడులకు తెగబడుతూ అక్రమ అరెస్టుల పర్వాన్ని చూస్తుంటే రాష్ట్రంలో రేవంత్ పాలన గుడ్డెద్దు చేనులో పడ్డట్లు మారిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ఎద్దేవా చేశారు. సోమవారం ఒక పత్రిక ప్రకటనలో సతీష్ కుమార్ ఈ విధంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితులపై ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీసేందుకు గాంధీ ఆసుపత్రికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను నిర్బంధంగా అరెస్టు చేసి తీసుకెళ్లిన తీరు అమానుషమని అన్నారు. మెదక్ జిల్లా నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగ్రామంలో ఆమె ఇంటిపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఎమర్జెన్సీని తలపించేలా విపక్ష పార్టీ నాయకులను ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను టార్గెట్ చేసి నిర్దాక్షిణ్యంగా పోలీసుల ఎదుట దాడులకు తెగబడుతున్నారంటే ఎమర్జెన్సీని మించి రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నట్లు అభివర్ణించారు. ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు, గూండా రాజ్యం నడుస్తుంది. ప్రజల యొక్క హక్కులు పూర్తిగా కాలరాయబడ్డాయని మండిపడ్డారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీష్ రావు కార్యాలయం మీద దాడి, హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి, నేడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో గూండా రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుందని దుయ్యబట్టారు. తెలంగాణను మరో బీహార్ మాదిరిగా మార్చేశారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని దేశంలో తెలంగాణ పోలీసులు అంటే మంచి పేరు ఉండేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి పోలీసులను చెడగొడుతున్నారని విమర్శించారు. 10సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది, ఏనాడైనా విపక్ష ఎమ్మెల్యేల ఇంటిపైన దాడి జరిగిందా అని ప్రశ్నించారు. దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను గుర్తించి తక్షణమే వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# భారత్ లో వనరులున్న అభివృద్ధి లేదు





-చిన్న దేశమైన వియాత్నాం అభివృద్ధి

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):

భారత దేశంలో అనేక వనరులు పుష్కలంగా ఉన్నాప్పటికి దేశంలో నిరుద్యోగంతొ యువత పేదరికంతొ ప్రజలు అల్లాడిపోతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో కమ్యూనిస్టు దేశమైనా వియాత్నాం స్టడీ టూర్ పర్యాటక ముగించుకొని సిపిఐ కార్యాలయంకు విచ్చేసిన సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు చాడ వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతు ఘనంగా సన్మానించారు.అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి పాలకులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎప్పుడో బాగుపడేదని పాలకుల మూలంగానే దేశం ప్రజాస్వామ్యం ఖుని అవుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం నిర్మిలన చేయాలనే ఉద్దేశంతో నేటి యువత ముందుండి ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తైలం మురళి మధు పాడిన సామాజిక చైతన్య గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిని రచయిత గాయకులు తైలం మురళి మధు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్, హుస్నాబాద్ ట్రస్మా నాయకులు నారాయణరెడ్డి, నరిసింహ్మరెడ్డి, రాజేందర్, చిట్టి గోపాల్ రెడ్డి, రిటైర్డ్ ఎంపిడిఓ అయిత కౌలాసం, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు జంగ విజయ, ఎఐవైఎఫ్ మండల కన్వీనర్ దొంతరవేని రజిత, సిపిఐ మండల నాయకులు పోదిల కుమారస్వామి, మౌటం బాలయ్య, పిట్టల మెగిలయ్య, పొదిల కనకస్వామి, ఎండి అంకుశవాలి, పొదిల రవిందర్, మేకల విజయ, దొంతరవేసి రాజవ్వ,చొక్కాం ఎల్లవ్వ, గుంటిపెల్లి శైలేజ తదితరులు పాల్గొన్నారు.

# కురువ సంఘం మండల అధ్యక్షుడిగా కుర్వ నర్సిములు

**-సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాం**

**-నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు చెప్పిన సంఘ పెద్దలు**

**తాండూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:-**

తాండూరు మండలం కురువ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం రోజు చెంగోల్ రోడ్డు మార్గం గౌతాపూర్ గ్రామంలో జరిగిన ఎన్నికలలో తాండూరు మండల నూతన అధ్యక్షుడిగా జిన్గూర్తి గ్రామానికి చెందిన కుర్వ నర్సిములు , ఉపాధ్యక్షుడిగా గౌతాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి శ్రీనివాస్, బిజ్వార్ కిష్టప్ప, కార్యదర్శిగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఉల్లి నర్సిములు , సహాయ కార్యదర్శిగా కోటబాష్పల్లి రవి , జనరల్ సెక్రెటరీగా ఐనెల్లి దస్తప్ప , లు ఎంపిక చేసినట్లు సంఘ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు మండలంలోని కురువ కులస్తుల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేకలు గొర్రెలు పెంపకం దారుల సంఘం జిల్లా డైరెక్టర్ పల్లె వెంకటయ్య (గౌతాపూర్) , తాండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగారం జగదీష్, పూజారి పాండు, జన్నే నాగప్ప, గౌడి



వెంకటేశం, గౌడి రాము, ఒగ్గు కళాకారుల సంఘం రాష్ట్ర నాయకుడు నాగులపల్లి నరసింహం, పలువురు సంఘ పెద్దలు ఉన్నారు.

# రాజీ కుదుర్చుకోవడమే రాజ మార్గం

**- జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):**

కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గమని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి అన్నారు. కేసుల రాజీ కుదుర్చుకునేందుకు ఈ నెల 28న జిల్లాలోని కోర్ట్ లలో న్యాయ శాఖ ఆద్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే 28.09.2024 రోజున న్యాయ వ్యవస్థ లోక్ అదాలత్ ద్వారా కల్గించినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్నీ కోర్ట్ లలో లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థ అధికారుల ఆద్వర్యంలో కేసులు రాజీ చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

# తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చుట సరైంది కాదు

**- తెలుగు రాష్ట్రం ఏర్పాటు చేయుటకు కృషి చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు**

**- ఆర్యవైశ్య మహాసభ వికారాబాద్ జిల్లా తరపున కలెక్టర్ కు వినపత్రం**

**పరిగి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్చుటకు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆర్యవైశ్య మహాసభ వికారాబాద్ జిల్లా తరపున సోమవారం కలెక్టర్ కు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా మహాసభ రాజకీయ కో కన్వీనర్ పెంటయ్య గుప్తా మాట్లాడుతూ భాషా ప్రతిపాదికాన రాష్ట్రాల ఏర్పాటు కోసం 56 రోజులు దీక్ష చేసి తెలంగాణ ఆంధ్ర కలిపి తెలుగు రాష్ట్రం ఏర్పాటు చేయుటకు కృషి చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు, ఆయన పేరున గతంలో తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పెట్టడం జరిగిందని, అలాంటి ఆదర్శవంతమైన నాయకులను పేర్లను పెట్టడం భావి తరాలకు వాళ్ళు చేసిన త్యాగం గుర్తు వుండేలా చేస్తుంది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో పొట్టి శ్రీరాములు పేరును మార్చుతూ నిర్ణయం తీసుకోవడానికి ఆర్యవైశ్య మహాసభ వికారాబాద్ జిల్లాశాఖ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం కోసం ఎంతోమంది ఎనలేని సేవలు చేశారు వారి సేవలను గుర్తించడం కోసం ప్రభుత్వం



కొత్త ప్రాజెక్టులు తీసుకుని వచ్చి వాటికి వాళ్ల పేర్లు పెడితే బాగుంటుంది అని సూచించారు. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును మార్చినట్లయితే ఆర్యవైశ్యుల కోపాగ్నికి ప్రభుత్వం గురికావడం తప్పదని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పక్షంలో తమ నిరసనలను మరింత తీవ్రంగా చేయడానికి కూడ వెనుకాడబోమని ఆర్యవైశ్య జిల్లా మహాసభ రాజకీయ కో కన్వీనర్ పెంటయ్య గుప్తా తెలిపారు.

# తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఎమ్మార్వో ప్రభులు కీ వినతి పత్రం అందించిన టీ.పి.యూ.ఎస్ సంఘం**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23 :**

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రబులు కీ టీ.పి.యూ.ఎస్.ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తిరుపతి లడ్డులో జంతువు కోవ్వ వినియోగించారంటూ వచ్చిన వార్తలు,వాదనలు త్రీవంగా ఖండిస్తూ తిరుపతి లడ్డులో కల్తీ వినియోగించిన వారిని తప్పుగా వ్యవహరించిన ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని చౌడాపూర్ మండల ఎమ్మార్వో ప్రబులు కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం టీ.పి.యూ.ఎస్.ఇన్చార్జి రమేష్ యాదవ్,మండల అధ్యక్షుడు ప్యాట మల్లేష్,మండల అధ్యక్షులు యాదయ్య,ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిర్బంధం అప్రజాస్వామ్యం

**- లోపాలను గుర్తించి సహేతుక సలహాలు ఇద్దామని ఆసుపత్రికి వెళ్ళాం**

**- ప్రభుత్వం నిజాలు స్వీకరించడానికి భయపడుతుంది**

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

ఆసుపత్రులలో ప్రజా ఆరోగ్య పరిస్థితులపై నిర్మాణాత్మక అధ్యయనం చేసి ప్రభుత్వానికి బాధ్యత గల ప్రతిపక్షంగా నివేదిక అందిద్దాం అంటే అప్రజాస్వామ్యంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున రాష్ట్ర శాఖ పేద ప్రజల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం కోసం మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తో పాటు మాజీఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో కలిపి ఏర్పాటు తెల్లవారుజామున నుండి ఇంటి చుట్టూ పదుల సంఖ్యలో పోలీసులు మోహరించి తమను హౌస్



అరెస్ట్ చెయ్యటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతిపక్షాలు అందించే సలహాలు స్వీకరించడానికి కూడా భయపడుతున్నదనడానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనం అన్నారు. లోపాలను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజలు గమనిస్తున్నారనేది గుర్తుపెట్టుకోవాలన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన మజీ ఎమ్మెల్యే యం నారాయణ మహారాజ్, స్టేట్ ఫైనాన్స్ మెంబెర్ రమేష్ మహారాజ్,**



**బషీరాబాద్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

ఉమ్మడి రంగరెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం రోజు హైదరాబాదులో వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ , తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబెర్ యం రమేష్ మహరాజ్,బషీరాబాద్ మాజీ జడ్పీటీసీ యం రాకేష్ మహారాజ్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు



**పరిగి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

పరిగి మున్సిపల్ పరధిలోని వీధి కుక్కల బెడద కంటి మీద కునుకులేకుండా చేస్తుంది. కుక్కల సమస్య తీవ్రత ఎక్కువగా ఉండడంతో రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకుంది. దీంతో పాటు ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా కుక్కల నియంత్రణపై కుక్కల బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేసేందుకు అన్ని వసుతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్, వెటర్నరీ డాక్టర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య తో కలిసి కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి, వారాల రవీంద్ర పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా పరిగి పట్టణంలో కుక్కల జననాన్ని కంట్రోల్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించామని మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య తెలిపారు. పరిగి పట్టణంలో సోమవారం పట్టణములో పలు కాలనీలలో 10 కుక్కల ను పట్టుకొని కుక్కల జననాన్ని కంట్రోల్ చేసేందుకు తరలించినట్లు, కుక్కల తరలించడానికి ప్రత్యేకంగా బోనుతో వాహనం ఏర్పాటు చేశామని అన్నారు. తెచ్చిన కుక్కలను ఒక రోజంతా బోనులో ఉంచి గమనిస్తారని, ఎలాంటి వ్యాధులు లేవని నిర్ధారించుకున్నాక, బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేస్తారని. ఆపరేషన్ తరువాత వారం రోజులు సెంటర్లోనే ఉంచుకుని వాటి ఆరోగ్యాన్ని పరీక్షిస్తారు. నట్టల నివారణ మందులు, యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తదితర ఇంజక్షన్లు ఇస్తారని తెలిపారు.

# జాతీయస్థాయిలో మరికల్ పాఠశాల విద్యార్థి శివ సాయికి ప్రశంసలు



**-జిల్లా కలెక్టర్ చే గైడ్ టీచర్ రవికుమార్ కు సన్మానం**


**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23 :**

వికారాబాద్ జిల్లా మండల కేంద్రంలో 11.వ జాతీయస్థాయి ఇన్స్పైర్ అవార్డు ఢిల్లీలో జరిగిన ప్రోగ్రాం లో భాగంగా ఆటోమేటిక్ సేఫ్టీ ఎలక్ట్రిక్ పోల్ అనే ప్రాజెక్టుకు అత్యుత్తమ ప్రతిభకు ఉత్తమ ప్రశంసలు దక్కిన సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదగా విద్యార్థి కొత్తపల్లి ఎడ్ల.శివ సాయి మరియు గైడ్ టీచర్ జి.రవికుమార్ ఎస్ఎ ఫిజికల్ సైన్స్ టీచర్ కు సన్మానం చేయడం జరిగింది.వివరాల్లోకి వెళితే శ్రీ జి.రవికుమార్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా గత సంవత్సరం చౌడాపూర్ మండల్ మరికల్ ఉన్నత పాఠశాల యందు పని పనిచేసిన 8 సంవత్సరాల కాలంలో ఆరు పర్యాయాలు జిల్లా, రాష్ట్ర ,జాతీయ స్థాయి సైన్స్ కాంపిటీషన్లో పలు రకాల ఇన్నోవేటివ్ సైన్స్ ప్రాజెక్టులు విద్యార్థులచే చేయిస్తూ జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు సంపాదించుకున్నారు.గత సంవత్సరం బాల వైజ్ఞానిక ప్రదర్శన లో భాగంగా నీరు ఒక ఇంధనం అనే ప్రాజెక్టులో నీటితో వాహనాలను నడిపే టెక్నాలజీ అభివృద్ధి చేయడం జరిగింది.కేరళలో జరిగిన ఈ కాంపిటీషన్లో దక్షిణ భారతదేశం తరపున తెలంగాణ నుంచి నగదు పురస్కారం తోపాటు ఉత్తమ ప్రశంసలు పొందడం జరిగింది.అదేవిధంగా ఈనెల 17.వ తేదీ నుంచి 19.వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన 11.వ జాతీయస్థాయి ఇన్స్పైర్ మనక్ అవార్డు సైన్స్ ఎగ్జిబిషన్లో తెలంగాణ వికారాబాద్ జిల్లా తరఫునుంచి పాల్గొని ఆటోమేటిక్ సేఫ్టీ ఎలక్ట్రిక్ పోల్ అనే ప్రాజెక్టు ద్వారా



వర్షాకాలంలో కరెంటు స్తంభాల దగ్గర జరిగే షార్ట్ సర్క్యూట్ కారణంగా జంతువుల మరియు మనుషుల ప్రాణాలు కాపాడడానికి ఒక డివైస్ ను తయారు చేయడం జరిగింది.దాని ద్వారా మనుషుల ప్రాణాలు కాపాడడం.మరియు సంబంధిత శాఖకు సమాచారం ఈయన తయారు చేసిన డివైస్ ద్వారా చేరవేయడం జరుగుతుంది.ఇట్టి డివైస్ యొక్క పేటెంట్ కొరకు రవికుమార్ ప్రయత్నం చేస్తున్నారు.తాను తయారు చేసే ప్రతి ఒక్క ప్రయత్నానికి అధికారులలు,ఉపాధ్యాయురాలు శ్రీమతి సర్వమంగళ మరియు గ్రామస్తుల ప్రశంసలు దక్కడంతోపాటు సమాజానికి ఉపయోగపడే సైన్స్ ప్రాజెక్టులు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు పేర్కొన్నారు.కొత్తపల్లి గ్రామస్తులు ఉపాధ్యాయుడు రవి కుమార్ నీ ప్రస్తుతం తమ గ్రామంలో పనిచేస్తున్నందుకు ప్రశంసించడం జరిగింది.విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కొత్తపల్లి గ్రామస్తులు విద్యార్థి ఎడ్ల శివ సాయి నీ మరి ఇంకెన్నో విజయాలు సాధించాలని మెచ్చుకున్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ఉన్నట్టా - లేనట్టా!



**కొడంగల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి న్యూస్ :**

కోడంగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నరు. ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన లేని కారణంగా దాదాపు మూడు నెలలు గడుస్తున్నా ఒకే ఒక్క ఒకే ఒక్క దరఖాస్తు వచ్చిందంటే ప్రజలలో ప్రజావాణికి ఎంత మంచి స్పందన ఉందో ఇట్టే అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంతకు కొడంగల్ మండల కేంద్రంలో




ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్నట్టా లేనట్టా అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు . ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రజావాణి కార్యక్రమం పై కోడంగల్ మండల ప్రజలకు అవగాహన కల్పించి సత్వరం సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడితేనే ప్రజావాణి కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంపీడీవో ఉషశ్రీ ని ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి సంప్రదించగా ప్రజావాణి కార్యక్రమం లో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడగగా ఒకే ఒక్క దరఖాస్తు వచ్చిందని తెలిపారు. ఇక్కడి వాళ్ళందరూ నేరుగా కలెక్టర్ ఆఫీసుకు వెళు తున్నట్లు సమాచారం చెప్పడం కోసం మెరుపు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కావటం లేకనే కలెక్టర్ ఆఫీస్ కు పోతున్నారనేది సుస్పష్టం.

# కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలి





**-ప్రజలందరికీ సమాన న్యాయం సామరస్యం చాలా అవసరం**
**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**-ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**-కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకం**
**-ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్-23 :

రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రకారం దేశంలో ఎవరైనా ఇష్టానుసారంగా జీవించి,ఇష్టమైన ఏ వృత్తినైనా చేపట్టవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.సోమవారం మనోహరాబాద్ మండలం గౌతాజిగూడ గ్రామంలో కుల బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలందరూ సమానం అనే భావనతో కలిసికట్టుగా ఉండాలని గ్రామంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం కలిగించే వారికి తప్పక శిక్ష పడుతుందని , మనమందరం రాజ్యాంగబద్ధంగా కట్టుబడి ఉండాలని ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి శిక్ష పడితే ఆ కుటుంబం ఎంతో బాధను అనుభవిస్తుందని వీటన్నిటిని గుర్తించుకోవాలన్నారు. గ్రామంలో ఎస్సీ కులముకు చెందిన వృత్తి డప్పు కొట్టలేదని కుల బహిష్కరణ చేసి వస్తువులు ఇవ్వకుండా త్రాగునీరు, రేషన్ కిరాణా, మనసు విప్పి మాట్లాడటం ఇటువంటి విషయాలు జరుగుతున్నాయని ప్రభుత్వపరంగా ఎస్సీ ఎస్టీ చట్టంపై సత్వరం ప్రజలకు అవగాహన కల్పించి సామరస్యంగా అన్ని చక్కబడే ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని పరిస్థితులు చక్కదిద్దే ఏర్పాటులలో అన్ని సమపాలలో అందుతున్నాయని ప్రజల నుండి తెలుసుకున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పగడ్బందీగా చర్య తీసుకుంటామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకంగా చూపబడుతుందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

# పశువుల రహదారుల పైకి పంపితే యజమానులపై చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్



నారాయణఖేడ్:

నారాయణఖేడ్ మున్సిపల్ లో ప్రధాన రహదారులపై సంచరిస్తున్న పశువులను సోమవారం లోపు యజమానులు వాటిని తరలించాలని లేనిపక్షంలో అట్టి పశువులను గోశాలలకు తరలిస్తామని ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జె . జెగ్జీవన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీలో పశువులు సంచరించడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిది లో పశువుల యజమానులు ఈ హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని వాటిని వెంటనే తరలించాలని ఆదేశించారు లేనిపక్షంలో సోమవారం తర్వాత గోశాలకు పశువులను తరలిస్తామని తెలిపరచనయినది.

# బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేటలో ప్రాయ శ్చిత్త శాంతి పూజ



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

కలియుగ వెంకటేశ్వర స్వామి లడ్డు అపవిత్రమైన సందర్భంగా పెద్ద శంకరంపేట లోని మాణిక్ ప్రభు మందిరంలో సోమవారం మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త శాంతి పూజ నిర్వహించారు.. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. తిరుపతి లడ్డు అపవిత్రమైన సంఘటనలో బాధ్యులైన వారిపై చట్ట రిత్య ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ మండల అధ్యక్షుడు రామచంద్ర చారి.. రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్.. మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణ శర్మ.. అనంతరాజు శర్మ.. గిరిధర్ గుడి రామన్న, డాక్టర్ ఫణి కుమార్ ,రాకేష్ శర్మ మహేష్ శర్మ బ్రాహ్మణ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.....

# రాకపోకలు బంద్



ధారూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగసము%శీ%దర్ ధారూర్ మధ్యలో ఉన్న కోట్ పల్లి ప్రాజెక్ట్ సోమవారం ఉదయం నాలుగు గంటల నుంచి కురిసిన భారీ వర్షాలకు కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు ఉధృత్వంగా ప్రవహించడంతో సోమవారం నాడు రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో వాహనాదారులు నాన్న ఇబ్బందులకు గురయ్యారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు బ్రిడ్జి మాత్రం మంజూరు కాలేదు.స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న మండల కేంద్రం నుండి నాగ సముందర్ గ్రామం నుండి మండల కేంద్రానికి వర్షాకాలంలో వెళ్లాలంటే పెద్దముల్ మండల్ మారేపల్లి జనగాం మంబాపూర్ ధారూర్ వెళ్లవలసిన అవసరం వస్తుంది దీంతో వాహనాదారులు అధికారులపై ప్రజాప్రతినిధులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తాం

**-ప్రజల నుండి 6 దరఖాస్తుల స్వీకరణ**
**-తహసీల్దార్ గఫార్ మియా**



కొల్చారం (ప్రజాజ్యోతి )

ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడానికీ అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తహసిల్దార్ గబ్బర్ మియా స్పష్టం చేశారు. సోమవారం నాడు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమనికి ఆరు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు పేరు మార్పిడిలు తదితర అంశాలపై వచ్చినటువంటి ఫిర్యాదులను పరిష్కరించాలని సిబ్బందికి సూచించినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని ) పట్టా పాస్ పుస్తకంలో పేర్లు మార్పిడి చేయాలంటూ దరఖాస్తు చేశారు. ప్రతి వారం నిర్వహించే ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ గఫార్ మియా అన్నారు.

## 317జీవోఆధారంగాబాధిత ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు పంపాలి

**-ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ డిమాండ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 23 :



317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వెంటనే బేషరతుగా వారి వారి స్థానిక జిల్లాలకు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఎస్ టి యు టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మెదక్ మండలంలోని మాచవరం, రాజపల్లి, మక్త భూపతిపూర్, ఆవుసులపల్లి వివిధ పాఠశాలల్లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయి ఇక ఎన్నటికీ మా స్థానాలకు మేము వెళ్లే పరిస్థితి లేదని మానసికంగా కృంగిపోయి బోధనపై సరిగా దృష్టి పెట్టలేకపోతున్నారన్నారు. ఇటీవల మంత్రివర్గ ఉప సంఘానికి దరఖాస్తు చేసుకున్న అందరూ ఉపాధ్యాయ బాధితులకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను విడుదల చేయాలని, ఆమోదయోగ్యమైన పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. వెంటనే పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులు సృష్టించి ఎస్జీటీ (బీఈడీ) ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య జిల్లా నాయకులు అశోక్,వేణుగోపాల్, ఎల్లం అరుణ్ కుమార్, దిలీప్ కుమార్, దుర్గరాములు,మల్లేష్ మండల శాఖ అధ్యక్షులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే

**-బాధ్యులపై చర్యలు తీసుకుంటాం ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శివంపేట పోలీస్ స్టేషన్ పరిధి గోమారం గ్రామంలో శనివారం నాడు రాత్రి జరిగిన భగత్ సింగ్ అసోసియేషన్ వారి వినాయక నిమజ్జన కార్యక్రమంలో వినాయక నిమజ్జన మండలి వారు వినాయక నిమజ్జన యాత్ర చేయుచూ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మా రెడ్డి నివాస ప్రాంతం వద్ద టపాకాయలు కాల్చగా ఇంట్లో నుండి కొందరు వ్యక్తులు వచ్చి వారిని ఇక్కడ టపాకాయలు కాల్చవద్దు అని అనగా భగత్ సింగ్ అసోసియేషన్ వినాయక నిమజ్జన యాత్ర చేయుచున్న వారు గొడవపడి దాడి చేసి కొట్టినారని ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి తదుపరి బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏదైనా గొడవలు జరిగినప్పుడు సంయమనం పాటించాలని డయల్ 100 కి కానీ దగ్గరలోని పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు.

# ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు**



ఏర్పాటు చేయకపోతే ముందుముందు అంచలంచెలుగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి,అశోక్ ,పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్:

నియోజకవర్గం లో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుకై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వినతిపత్రం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ. నారాయణఖేడ్ నియోజకవర్గం లో సుమారు 3 లక్షల మంది ప్రజలు ఉంటారని వారికి అనుకూలంగా స్థానికంగా ఆర్టీవో కార్యాలయం లేకపోవడంతో జహీరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్ళవలసి వస్తుందని అంతేకాకుండా అక్కడ బ్రోకర్లు కూడా భారీగా పెరిగిపోవడంతో ఖర్చులు అధిక మొత్తంలో అవుతున్నాయని మరియు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఒక రోజు పని వదులుకొని వెళ్ళాడానికి ఇష్టపడతలేరని కొంతమంది యువకులు లైసెన్స్ లేకుండా అలాగే వాహనాలు నడుపుతూ ఉంటున్నారని తెలిపారు. స్థానికంగా ఆర్టిఓ కార్యాలయం ఏర్పడితే వెనుకబడిన ప్రాంతంలో కొంతమందికి ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఆర్టీవో కార్యాలయం

# కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలి





**ప్రజలందరికీ సమాన న్యాయం , సామరస్యం చాలా అవసరం కలెక్టర్**

**రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రకారం దేశంలో ఎవరైనా ఇష్టానుసారంగా జీవించి,ఇష్టమైన ఏ వృత్తినైనా చేపట్టవచ్చు కలెక్టర్**

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**రాజ్యాంగం పొందుపరిచిన హక్కులను కాల రాస్తే చట్ట వ్యతిరేక పనులకు పూనుకుంటే సహించేది లేదులి**

**కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకం ఎస్పీ ఉదయ్ కుమార్**

**-మనోహరాబాదు మండలం గౌతాజిగూడ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, -జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, తూప్రాన్ ఆర్డిఓ జై చంద్రారెడ్డి, సంబంధిత ఇతర శాఖల అధికారులు ప్రజలు**

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మనోహరాబాద్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి )

సోమవారం మనోహరాబాద్ మండలం గౌతాజిగూడ గ్రామంలో కుల బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలందరూ సమానం అనే భావనతో కలిసికట్టుగా ఉండాలని గ్రామంలో ప్రతి ఒక్కరిని సమానంగా



చూడాలని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం కలిగించే వారికి తప్పక శిక్ష పడుతుందని , మనమందరం రాజ్యాంగబద్ధంగా కట్టుబడి ఉండాలని ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి శిక్ష పడితే ఆ కుటుంబం ఎంతో బాధను అనుభవిస్తుందని వీటన్నిటిని గుర్తించుకోవాలన్నారు. గ్రామంలో ఎస్సీ కులముకు చెందిన వృత్తి డప్పు కొట్టలేదని కుల బహిష్కరణ చేసి వస్తువులు ఇవ్వకుండా త్రాగునీరు, రేషన్ కిరాణా, మనసు విప్పి మాట్లాడటం ఇటువంటి విషయాలు జరుగుతున్నాయని ప్రభుత్వపరంగా ఎస్సీ ఎస్టీ చట్టంపై సత్వరం ప్రజలకు అవగాహన కల్పించి సామరస్యంగా అన్ని చక్కబడే ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని పరిస్థితులు చక్కదిద్దే ఏర్పాటులలో అన్ని సమపాలలో అందుతున్నాయని ప్రజల నుండి తెలుసుకున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పగడ్బందీగా చర్య తీసుకుంటామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకంగా చూపబడుతుందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

# జిఓ ల విడుదల

**-పిఆర్టి యు సంఘం కృషే**
**-జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ**

మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రభుత్వాల నుండి విడుదల అయ్యే ప్రతి జీవో.పిఆర్టియు సంఘం కృషే అని జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ అన్నారు.సోమవారం నాడు హావేలి ఘనపూర్ మండలం బూరుగుపల్లి జిపఉపా లో జరిగిన సర్వసభ్య సమావేశం లో హవేలీ ఘనపూర్ మండల. శాఖ అధ్యక్షులు గా రెడ్డి గారి సుభాష్ రెడ్డి . మరియు ప్రధాన కార్యదర్శిగా నరేందర్ రెడ్డి అసోసియేట్. అధ్యక్షులు గా ఎన్ .శ్రీనివాస్, సెక్రటరీగా వెంకగౌడ్, మహిళా కార్యదర్శి గా శృతి, మహిళా ఉపాధ్యక్షులుగా లావణ్య లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అమీరుద్దీన్ మరియు సహదేవ్ లు ప్రకటించారు.. తదనంతరం వారికి ఎన్నికల ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఎన్నికల కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి సుంకరి కృష్ణ మాట్లాడుతూ ఆ జీవో వల్ల ప్రాథమిక పాఠశాల మనుగడ. కష్టమే అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల్ మీరా, మల్లారెడ్డి, వీరేందర్, వివిధ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల, ఏర్పాట్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్-23 :

స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లకొట్యాల్ లో ప్రభుత్వ వైద్య కళాశాల, ఏర్పాట్ల పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల సూపరిండెంట్ కు తగు సూచనలు చేస్తూ వైద్య కళాశాల మౌలిక సదుపాయాలను . 2024-25 సంవత్సరానికి సంబంధించిన



ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కళాశాల సంబంధించిన పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా:రవీందర్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



**-లేబర్ కోడ్ అమలు వల్ల కార్మికులు నష్టపోతారు**
**-అందోల్ డివిజన్ సిఐటియు కార్యదర్శి విద్యాసాగర్**

అందోలు, సెప్టెంబరు23 (ప్రజాజ్యోతి):

కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేబర్ కోడ్ అమలును నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా జోగిపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అందోలు మండలం జోగిపేట పట్టణంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా సందర్భంగా అందోల్ డివిజన్ సిఐటియు కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ లేబర్ కోడ్ అమలు వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయకూడదని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా పలుమార్లు నిరసనలు చేసిన విషయాన్ని గుర్తుచేసారు. కార్మికులకు నష్టం జరుగుతున్నా అనేక రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలు చేశాయన్నారు. ఆ తోవలో రాష్ట్ర ప్రభుత్వం కదలికలు సరికాదని రాష్ట్రంలో లేబర్ కోడ్ అమలు చేయవద్దని డిమాండ్ చేసారు. ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం, అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను వీడనాడాలని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త బ్లాక్ డే లో భాగంగా జోగిపేటలో కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నాగభూషణం, ఆటో కార్మిక యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చేగుంట (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23

మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2005- 2006 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తూప్రాన్ మండలం నర్సాపూర్ రోడ్ లో నీ మినీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. సుమారు ఈ ఆత్మీయ సమ్మేళనానికి 50 మంది పూర్వ విద్యార్థుల హాజరై చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అను భూతి పొందారు. చిన్ననాటి చిలిపి చేష్టలు మదిలో కదలాయన్న అనుభూతిని పొందుతూ సంతోషంగా ఒక్కరి ఒక్కరు పలకరింపులు ఆలింగనాలు చేసుకున్నారు. ప్రస్తుత జీవిస్తున్న పరిస్థితులలో వారి జీవితాల లో జరుగుతున్న సాధక బాధకాలను ఒకరికొకరు కబుర్లు చెప్పుకుంటూ సంతోషంగా ఆనందంగా సమ్మేళనం లో పాల్గొన్న రు.

# లిచేగుంటలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం




చేగుంట( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 23

మెదక్ జిల్లా, చేగుంట మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి ఇప్పటివరకు వినాయకునికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి ఘనంగా నిమజ్జనం చేస్తున్నారు. నిమజ్జనానికి ప్రత్యేక అతిథులుగా పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, మీడియా మరియు పత్రిక మిత్రులు అందరూ పాల్గొన్నారు. ఈ నిమజ్జనానికి ప్రత్యేక వచ్చిన పల్లె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అలాగే ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానని ముందుకు వస్తూ కష్టసుఖాలలో తాను తోడుగా ఉంటానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పల్లె క్రాంతి కుమార్, పి. విష్ణు కుమార్, వంశీ, ఎర్ర యాదగిరి, బాలేష్, అక్బర్, నరేష్, వెంకట్, ఎల్లేష్, జీవన్, యూత్ సభ్యులు, పిల్లలు, ఆడపడుచులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# రెచ్చిపోవద్దు ఏపీలో అధికారులకు పట్టిన గతే మీకూ తప్పదు హరీశ్ రావు

-ప్రకృతి తెచ్చిన కరవు కాదు. అధికారుల అశ్రద్ధ మూలంగానే!
-రైతులకు కనీసం సాగునీరు ఇచ్చేందుకు చేతకాదా?



ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదని, అధికారులు రెచ్చిపోవద్దని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరించారు తెలంగాణ భవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో గత ప్రభుత్వంలో అధికారులు రెచ్చిపోయారని,ప్రభుత్వం మారిన వెంటనే వారందరేఊ సస్పెండ్ అవుతున్నారని ప్రస్తావించారు. అధికారంలో ఉన్నామని రెచ్చిపోతే అక్కడి అధికారులకు పట్టిన గతే మీకూ పడుతుందన్నారు. తమపై దాడులు చేసిన వారిపై ఇప్పటికీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయలేదు" అని గుర్తు చేశారు. ప్రకృతి తెచ్చిన కరవు కాదు. అధికారుల అశ్రద్ధ మూలంగానే! రాష్ట్రంలో నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని, అది ప్రకృతి తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరవని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పక్కనే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా ఉన్నా రైతులకు పూర్తిగా సాగునీరు అందకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా లో నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని ఆరోపించారు. జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నా ఆ జిల్లాకు ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరమని తెలిపారు. జిల్లాకు వచ్చే సాగర్ కాలువ కు గండి పడి 22 రోజులు గడిచినా ఇప్పటి వరకు ఆ గండిని సరిగా పూడ్చకపోవడం ఏంటని ప్రశ్నించారు.పక్కాగా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం గానే పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆరోపించారు. రైతులకు కనీసం సాగునీరు ఇచ్చేందుకు చేతకాదా? గతేడాది ప్రకృతి తెచ్చిన కరువైతే ఈ ఏడాది కాంగ్రెస్ కరువును తీసుకొచ్చిందని ఎద్దేవా చేశారు. రైతులకు కనీసం సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వానికి చేతకాదా అని ప్రశ్నించారు. ఓ వైపు నీళ్లు లేక పంటలు ఎండుతుంటే హైదరాబాద్ నగరంలో నిరుపేదల ఇళ్లను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. రైతులు కన్నీళ్లు పెట్టకుండా చూడాలనే సోయి ఉండాలి కాదా అని ప్రశ్నించారు. వరదల్లో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. సర్కార్ నిర్వాకం వల్లే సుమారు లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ధ్వజమెత్తారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులతో పాటే.. సాగర్ ఆయకట్టులో నీరందక పంట ఎండిన పొలాలకు కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ లోని పలు రెస్టారెంట్ల లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



-భద్రత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్లు,హోటళ్లు,హాస్టళ్ళు
-కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

హైదరాబాద్ లోని హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు కొనసాగుతోన్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లల్లోని పరిస్థితులను చూస్తే చాలా మంది బయట తినడానికి భయపడి పరిస్తితి నెలకొన్నది. తాజాగా ఆహార భద్రత అధికారులు పంజాగుట్టలోని మెరిడియన్ రెస్టారెంట్, సోమాజిగూడలోని జల్వాన్ రెస్టారెంట్‌లో సెప్టెంబర్ 20న దాడులు నిర్వహించారు. రెస్టారెంట్లలో కిటికీ మెష్‌లపై పావురాల రెట్టలతో సహా పరిశుభ్రత ఉల్లంఘనలను గుర్తించారు. హైదరాబాద్‌లోని మెరిడియన్ రెస్టారెంట్‌లో తనిఖీ సందర్భంగా, టాస్క్‌ఫోర్స్ బహుళ పరిశుభ్రత సమస్యలను కనుగొన్నారు.వీటిలో కీటక ప్రూఫ్ స్క్రీన్‌లు లేని రెండు ఓపెన్ విండోలతో సహా ఆరోగ్య ప్రమాదంగా ఉనాయని అధికారులు తెలిపారు. వంటగది సీలింగ్‌పై నీరు కారడాన్ని గుర్తించారు. అలాగే బిర్యానీ తయారీ ప్రాంతం సమీపంలో నీరు నిలిచిపోయింది. రిఫ్రిజిరేటర్‌లో కవర్ సరిగా లేదని ఆహార పదార్థాలు ఉన్నట్లు కనుగొన్నారు. మెరిడియన్ రెస్టారెంట్ బిల్లింగ్ కౌంటర్ వద్ద చెల్లుబాటు అయ్యే ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌ను ప్రదర్శించిందని తెలిపారు. ఫుడ్ హ్యాండ్లర్లు తగిన హెయిర్ క్యాప్స్, అప్రాన్‌లను ధరించి కనిపించారని వివరించారు.జల్వాన్ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించగా, వంటలో ఉపయోగించే నీటి బాటిల్‌కు సంబంధించిన నీటి విశ్లేషణ నివేదికలు అందుబాటులో లేవని తేలింది. రిఫ్రిజిరేటర్ అత్యంత అపరిశుభ్రమైన స్థితిలో ఉంది. హైదరాబాద్ రెస్టారెంట్‌లో నాలుగు ప్యాకెట్ల పుట్టగొడుగులు, నువ్వుల నూనె, పాల ప్యాకెట్, ప్యాక్ చేసిన పోహాతో సహా గడువు ముగిసిన ఆహార పదార్థాలను కూడా గుర్తించారు. హైదరాబాద్ లో ఇంకా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. అన్ని రెస్టారెంట్లు భద్రత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.పదే పదే అభ్యర్థనలు చేసినప్పటికీ, హైదరాబాద్ రెస్టారెంట్‌లోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ (ఎఫ్ బీఓ) స్టోర్ రూమ్‌కు యాక్సెస్‌ను అనుమతించ లేదని చెబుతున్నారు.ఇదిఎఫ్ఎస్ఎస్ చట్టం 2006లోని నిబంధనల ప్రకారం సరైంది కాదని అన్నారు.



# గాంధీ హస్పటల్ వద్ద టెన్షన్!

-బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్!
-వైద్య,ఆరోగ్య సేవలపై అధ్యయనం చేసేందుకు కమిటీ
-కమిటీ సభ్యులైనఎమ్మెల్యేల అరెస్టు గాంధీ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆసుపత్రి లోపలికి వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంజయ్, మాగంటి గోపీనాథ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య సేవలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులు గాంధీ ఆసుపత్రిని పరిశీలించేందుకు లోపలికి వెళ్లాలని ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఎమ్మెల్యేలను అడ్డుకున్నారు. కాగా, బీఆర్ఎస్ వేసిన కమిటీలో వైద్యులైన సంజయ్, రాజయ్య, మెతుకు ఆనంద్ సభ్యులుగా ఉన్నారు. ఇక ఎమ్మెల్యేల అరెస్టుతో గాంధీ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది.

